## విలేఖరులు కావలెను

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 63 | బుధవారం, అక్టోబర్ 2, 2024 | ఎడిటర్: పి. వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




# సామాన్యులకు నష్టం కలిగించను

**హైడ్రాతో ప్రభుత్వానికి మంచి పేరు వచ్చింది.. సహించలేకే విపక్షాల దుష్ప్రచారం**

**నిర్వాసితులకు వసతి ఏర్పాట్లు చేశాం.. హైకోర్టు అడిగిన వివరాలు ఇవ్వడానికి సిద్ధం**

**హైదరాబాద్ భవిష్యత్తు కోసమే ఈ చర్యలు.. కూల్చివేతలపై ఖర్గేకు రేవంత్‌రెడ్డి వివరణ**

**హర్యానా ప్రచారం తర్వాతేరాహుల్‌తో భేటీ**

న్యూఢిల్లీ, అక్టోబరు 1 : హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ఆదేశాలు, విపక్షాల ఎదురుదాడి నేపథ్యంలో సోమవారం రాత్రి ఢిల్లీకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం అధిష్ఠానం ముఖ్యులతో భేటీ అయ్యారు. మొదట కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో, అనంతరం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చివరకు వారిద్దరి సలహా మేరకు రాజ్యసభ ఎంపీ, ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీలతో కీలక మంతనాలు జరిపారు. అక్రమ నిర్మాణాలను కూల్చే విషయంలో హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో వారితో ఆయన చర్చలు సాగినట్లు తెలిసింది. ఇప్పటివరకు హైడ్రా అధ్వర్యంలో జరిగిన కూల్చివేతలు, వాటిపై వచ్చిన ప్రతిస్పందనల గురించి ముఖ్యమంత్రి వివరించారు. ఈ చర్యలతో ప్రభుత్వానికి ప్రజలలో చాలా మంచి పేరు వచ్చిందన్నారు. దానిని సహించలేక ప్రతిపక్షం ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలుచేసే ప్రచారాన్ని ఉధృతంగా చేస్తోందని ఆయన వివరించారు. హైదరాబాద్‌లో వర్షాలు, వరదల మూలంగా ఏర్పడుతున్న కల్లోల పరిస్థితులను అరికట్టాలంటే ఇలాంటి చర్యలు తప్పవని ఆయన చెప్పారు. న్యాయస్థానానికి తగిన వివరణలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సామాన్య ప్రజలకు, బడుగు, బలహీన వర్గాలకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలన్నదే తన ఉద్దేశమని ఆయన వివరించినట్లు తెలిసింది. నిర్వాసితులకు న్యాయం చేసేందుకు, ప్రత్యామ్నాయ నివాస ఏర్పాట్లు కల్పించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. హైకోర్టు చేసిన వ్యాఖ్యలు గురించి ఆయన అభిషేక్ సింఘ్వీ సలహాలను కోరినట్లు సమాచారం. ఇటీవల జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురైన ఖర్గేను పరామర్శించిన రేవంత్ ఆయనతో రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలను వివరించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కేసీ వేణుగోపాల్‌తో కూడా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై

(మిగతా 2వ పేజీలో)



# కాంగ్రెస్‌కు ఓటు వేయనందుకే కూల్చివేతలు

**నగర ప్రజలపైపగబట్టిన సీఎం రేవంత్‌రెడ్డి**

**పేదల ఇళ్లు కూలుస్తామంటే చూస్తూ ఊరుకోం...**


**గోల్నాకలో మూసీ బాధితులకు కేటీఆర్ భరోసా**

అంబర్‌పేట (హైదరాబాద్): కాంగ్రెస్‌కు ఓటు వేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నగర ప్రజలపై కక్ష కట్టి వారి ఇళ్లు కూల్చివేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.తారక రామారావు ధ్వజమెత్తారు. అడ్డి మార్ గుడ్డి దెబ్బగా సీఎం అయిన రేవంత్‌రెడ్డి కనీస అవగాహన లేకుండా అడ్డగోలు పాలన చేస్తూ ఆక్రమణలంటూ పేదలను రోడ్డు పాలు

(మిగతా 2వ పేజీలో)



# గుడి, మసీదు, దర్గా.. రోడ్లపై ఉన్న నిర్మాణాలు తొలగించాల్సిందే: సుప్రీంకోర్టు



# 68.72% పోలింగ్

**జమ్మూ కశ్మీర్‌లో ముగిసిన ఓటింగ్**

**మూడో దశలో**

**రికార్డు స్థాయిలో పోలింగ్**

**3 దశల్లో కలిపి మొత్తం 64.45%**

**జమ్మూ కశ్మీర్**

**మూడో దశలో 68.72% పోలింగ్**

## బిలియనీర్ల పెళ్లిళ్లకు వేల కోట్లు... పేదలకేమో అప్పులు!

**బిలియనీర్ల పెళ్లిళ్లకు వేల కోట్లు... పేదలకేమో అప్పులు!**

**అంబానీ కొడుకు పెళ్లికి ఖర్చు చేసిన డబ్బంతా పేదల సొమ్మే**

**హరియాణా ప్రచారంలో రాహుల్**



న్యూఢిల్లీ, అక్టోబరు 1: పాతికమంది పారిశ్రామికవేత్తల కోసం మోదీ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు. భారత్‌లో కేవలం ఓ 25 మంది తమ

(మిగతా 2వ పేజీలో)



# సూపర్ 6 అమలు చేస్తాం

**ప్రతి హామీ నెరవేర్చి తీరుతాం: బాబు**

**ఇప్పటికే మెగా డీఎస్సీ వేశాం**

**డిసెంబరులో పరీక్షలు.. వెంటనే భర్తీ**

**పింఛను రూ.4 వేలకు పెంచాం**

**దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు**

**175 అన్నక్యాంటీన్లు పెట్టాం**

**పేదల జీవితాల్లో వెలుగే నా సంకల్పం**

**21 మంది ఎంపీలను గెలిపించారు.. వారే రాష్ట్రానికి సంజీవని: బాబు**

కర్నూలు, అక్టోబరు 1 : 'జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. పాలనంతా గాడి తప్పింది. ఖజానాలో చిల్లిగవ్వ లేదు. రూ.10 లక్షల కోట్లు అప్పులు చేస్తే.. వడ్డీనే రూ.లక్ష కోట్లు అవుతోంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తంచేశారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఇటుక ఇటుక పేర్చి రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్నానని చెప్పారు. రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చేంత వరకు ఓ సైనికుడిలా పని చేస్తానని స్పష్టం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పుచ్చకాయలమడలో ఆయన ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను సొమ్ము స్వయంగా అందజేశారు. కుటుంబ సభ్యులతో మమేకమై వారి యోగ క్షేమాలు

(మిగతా 2వ పేజీలో)

# కాలి నడకన కొండకు పవన్

## మోకాళ్ల పర్వతం వరకు వడివడిగా



**అక్కడి నుంచి పవన్‌లో అలసట**

**వాహనంలో వెళ్లేందుకు ఏర్పాట్లు**

**అయినా, మధ్య మధ్య విశ్రాంతితో**

**నడుస్తూనే తిరుమలకు జనసేనాని**

**నేడు ప్రాయశ్చిత్త దీక్ష విరమణ**

తిరుపతి, అక్టోబరు 1 : తిరుమలలో లడ్డూ కల్తీ వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం తిరుమల చేరుకున్నారు. బుధవారం శ్రీవారిని దర్శించుకుని దీక్ష విరమించనున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరిన పవన్ మధ్యాహ్నం 3.30 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. నడకమార్గం ద్వారా తిరుమలకు వెళ్లాలనుకున్న ఆయన.. ఎయిర్‌పోర్టు నుంచి అలిపిరి పాదాల మండపం వద్దకు చేరుకున్నారు. అయితే భద్రతా సమస్య ఉన్న నేపథ్యంలో రోడ్డు మార్గం ద్వారా తిరుమలకు వెళ్లాలని పోలీసులు సూచించారు. దీంతో అలిపిరి నుంచి తిరుపతిలోని శ్రీపద్మావతి అతిథిగృహానికి చేరుకున్నారు. మెట్ల మార్గంలో వెళ్లి దీక్ష విరమించనున్నట్టు ఇదివరకే ప్రకటించడంతో.....సాయంత్రం 4.50 ప్రాంతంలో అలిపిరి చేరుకున్నారు. అలిపిరి పాదాల మండపం వద్ద సాష్టాంగ నమస్కారం చేసి పటిష్ఠ భద్రత మధ్య పవన్ కల్యాణ్ నడక మొదలుపెట్టారు. రెండు మోకీళ్లకు బెల్ట్‌లు (నీ క్యాప్)

(మిగతా 2వ పేజీలో)

# కాంగ్రెస్‌కు ఓటు వేయనందుకే కూల్చివేతలు



చేయడం అన్యాయమన్నారు. పేదల నివాసాలను కూలుస్తామంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఉరుకోదన్నారు. మంగళవారం నగర ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేటర్లతో కల సి అంబర్‌పేట నియోజకవర్గంలోని మూసీ పరీ వాహక ప్రాంతంలో ఆయన పర్యటించారు. గోల్నా క డివిజన్‌లోని న్యూ తులసీరామ్‌నగర్, లంకబస్తీ లు, అంబేద్కర్‌నగర్ ప్రాంత బాధితులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

**భయపెడుతున్నారు**

'తమ ప్రభుత్వ హయాంలో కూడా మూసీ సుందరీకరణకు ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసి దానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి స్యుదీర్‌రెడ్డిని చైర్మన్‌గా నియమించాం. మూసీ అభివృద్ధికి కసరత్తు చేసి నివేదిక తయారు చేశాం. కానీ ఇది అమలు చేస్తే మెజార్టీ ప్రజలు నష్టపోతారనే విషయాన్ని అప్పటి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాం. పేదలకు నష్టం వాటిల్లే అభివృద్ధి మనకు వద్దని ఆయన చెప్పడంతో విరమించుకున్నాం. బతుకమ్మ, దసరా పండుగ సంబురం లేకుండా కూల్చివేతలతో పేదలను సీఎం భయపెడుతున్నారు' అని కేటీఆర్ మండిపడ్డారు. పేదల గూళ్లను తొలగించి మాల్స్ కట్టే కార్యక్రమాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 50 కిలోమీటర్ల మూసీ నది అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 లక్షల కోట్లతో అంచనాలు రూపొందించడం ఎవరి జేబులు నింపడానికని ప్రశ్నించారు.

**కిషన్‌రెడ్డి ఎక్కడికి పోయిండు..**

ఎంపీగా ఓట్లు వేయించుకున్న కిషన్‌రెడ్డి పేదలు భయాందోళనకు గురవుతుంటే ఎక్కడికి పోయిండని కేటీఆర్ నిలదీశారు. అంబర్‌పేట పేదల ఓట్ల తో ఎంపీ అయి పదవులు అనుభవిస్తున్న కిషన్‌రెడ్డి కి, పేదల ఇళ్లు కూలుస్తామంటే భరోసా ఇవ్వాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్, బండారి లక్ష్మారెడ్డి, మాగంటి గోపీనాథ్, దేవిరెడ్డి స్యుదీర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, నేతలు బాల్క సుమన్, గంద్ర వెంకటరమణారెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్, చెరుకు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**కాన్వాయ్ అడ్డగింతతో ఉద్రిక్తత**

నల్లకుంట: బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తనను కించపరుస్తూ ఇష్టానుసారంగా పోస్టు లు పెడుతున్నారంటూ మంత్రి కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో.. గ్రేటర్ హైద రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోతా రోహిత్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు విద్యా నగర్ హిందీ మహావిద్యాలయ చౌరస్తా వద్ద కేటీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. సురేఖకు క్షమాణలు చెప్పాలంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో ముషీరాబాద్ నియోజ కవర్గానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త హుస్సే న్ చేతికి గాయాలయ్యాయి. అయితే నల్లకుంట పోలీసులు అందరినీ చెదర గొట్టారు. తనపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హుస్సేన్ నల్లకుంట పోలీ సులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన ట్లు ఎస్‌హెచ్‌వో జగదీశ్వర్ రావు తెలిపారు.

# సామాన్యులకు నష్టం కలిగించను

చర్చించారు. హరియాణా ఎన్నికలలో తలమునకలై ఉన్నందువల్ల రాహుల్‌గాంధీని కలుసుకోలేకపోయారు. హరియాణా ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత మరోసారి రమ్మని కేసీ ఆయనకు సూచించినట్లు తెలిసింది. సీఎం తదుపరి పర్యటనలో త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణపై వివరంగా చర్చించే అవకాశాలున్నాయి. కాగా, రాత్రి హైదరాబాద్‌కు సీఎం రేవంత్‌రెడ్డి తిరుగు పయనమయ్యారు.

# బిలియనీర్ల పెళ్లిళ్లకు వేల కోట్లు... పేదలకేమో అప్పులు!

ఇంట పెళ్లిళ్లకు వేలాది కోట్లు ఖర్చు పెడుతున్నారని, అదే సమయంలో రైతులు, సామాన్య ప్రజలు మాత్రం తమ పిల్లల పెళ్లిళ్ల కోసం అప్పులు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎంపిక చేసిన కొద్దిమంది పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తున్న మోదీ ప్రభుత్వ తీరు రాజ్యాంగ ఉల్లంఘన కాక మరేమిటని రాహుల్ ప్రశ్నించారు. దిగ్గజ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ తన కుమారుడి వివాహం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని అది ఈ దేశ ప్రజల సొత్తు అని రాహుల్ అన్నారు. హరియాణాలోని బహదూర్‌గఢ్‌లో ఎన్నికల సభలో రాహుల్ మంగళవారం ప్రసంగించారు. ఈ నెల 5న పోలింగ్ జరగనున్న హరియాణాలో హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ, పదేళ్ల తర్వాతైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ హెూరాహెూరీ తలపడుతున్నాయి. కాగా, హిందుత్వ సిద్ధాంతకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ దాఖలైన పరువు నష్టం దావాలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి కోర్టు సమన్లు జారీ చేసింది. స్వయంగాగానీ, న్యాయవాదిని పంపించడం ద్వారాగానీ విచారణకు హాజరు కావాలని నాసిక్ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేటు దీపాలీ పరిమల్ కదూస్కర్ సమన్లు పంపించారు.

# గుడి, మసీదు, దర్గా.. రోడ్లపై ఉన్న నిర్మాణాలు తొలగించాల్సిందే: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: రోడ్లు, జలాశయాలు, రైలు ట్రాక్‌లను ఆక్రమించి నిర్మించిన ఏ మత సంబంధ కట్టడాలనైనా తొలగించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. మత విశ్వాసాల కంటే ప్రజల భద్రతే అత్యంత ముఖ్యమని సర్వోన్నత న్యాయస్థానం చెప్పింది. వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారి ఇళ్లు, స్థలాల్లో బుల్డోజర్ చర్యలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు బెంచ్ మంగళవారం విచారణ జరపింది. ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్ లౌకిక (సెక్యూలర్) దేశమని.. మతాలతో సంబంధం లేకుండా ఆక్రమణల తొలగింపు, బుల్డోజర్‌తో చర్యలు అందరికీ ఒక్కటేనని పేర్కొంది. మున్సిపల్ కార్పొరేషన్లు, పంచాయతీలకు వేర్వేరు చట్టాలు ఉన్నాయని తెలిపిన ధర్మాసనం.. వీటికి ఆన్‌లైన్ పోర్టల్ కూడా ఉండాలని తెలిపింది. వాటిలో డిజటలైజ్ రికార్డులు అందుబాటులో ఉంచడం ప్రజలు అన్నీ తెలుసుకోగలరని వెల్లడించింది. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రప్రభుత్వాల తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. క్రిమినల్ కేసులో నిందితుడిగా ఉండటమే బుల్డోజర్ చర్యను ఎదుర్కోవడానికి కారణమా అని ధర్మాసనం ఆయన్ను అడగ్గా.. 'కచ్చితంగా కాదు. అత్యాచారం, ఉగ్రవాదం వంటి ఘోరమైన నేరాల్లో నిందితులైనా సంబంధం లేదు. ఒక్కరోజు ముందు నోటీసు జారీ చేసి ఇంటి గోడపై అంటించినా పరిగణలోకి తీసుకోం. ముందే చట్టాన్ని అతిక్రమంచి ఉంటేనే చర్యలు తీసుకొంటాం' అని తెలిపారు. అలాగే ఒకటీ రెండు సంఘటనల ఆధారంగా న్యాయస్థానం ఓ అంచనాకు రావద్దని కోరారు. ఒక వర్గానికి సంబంధించిన కొన్ని ఉదంతాల ఆధారంగా కోర్టు ఆదేశాలు జారీ చేడంపై తాము



ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ..' మనది సెక్యూలర్ దేశం. మా మార్గదర్శకాలు మతం, జాతి, వర్గాలకు అతీతంగా ఉంటాయి. అందరికీ వర్తిస్తాయి. ఇక ఆక్రమణల విషయానికి వస్తే మేము ఇప్పటికే చెప్పాం. రోడ్డు, ఫుట్‌పాత్, జలాశయం, రైలు పట్టాపై ఏదైనా మత సంబంధమైన నిర్మాణం ఉంటే అది దర్గా, గుడి, మసీదు, గురుద్వారా ఏదైనా.. ప్రజలకు ఆటంకంగా మారకూడదు. అక్రమ నిర్మాణాల విషయంలో మతంతో సంబంధం లేకుండా అందరికీ ఒక్కటే చట్టం వర్తిస్తుంది' అని వ్యాఖ్యానించింది.

**సీఎం సిద్ధరామయ్య సతీమణి యూటర్న్**

యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఏదైనా నేరంలో ఉండటమే వ్యక్తి ఇంటిపై బుల్డోజర్ చర్యలు తీసుకోవడానికి ఆధారమా..? అని ఆయన్ను బెంచ్ ప్రశ్నించింది. దీనికి మెహతా స్పందిస్తూ.. "కచ్చితంగా కాదు. అత్యాచారం, ఉగ్రవాదం వంటి నేరాల్లో నిందితులైనా సంబంధం లేదు. ఒక్కరోజు ముందు నోటీసు జారీ చేసి ఇంటి గోడపై అంటించినా పరిగణలోకి తీసుకోం. ఇది ముందే జరిగిఉంటేనే చర్యలు తీసుకొంటాం" అని పేర్కొన్నారు. ఇక యూన్ రిపోర్టర్ సీనియర్ న్యాయవాది వ్రిందా గ్రోవర్ ఇళ్ల లభ్యతపై వాదనలు వినిపించగా.. దీనికి సొలిసిటర్ జనరల్ మెహతా అభ్యంతరం చేశారు.'ఈ విషయాన్ని అంతర్జాతీయకరించాల్సిన అవసరం లేదని, మన రాజ్యాంగానికి, దేశ న్యాయస్థానాలకు తగినంత శక్తి ఉందన్నారు. ఈ విషయంలో అంతర్జాతీయ ఏజెన్సీ జోక్యం అవసరం లేదు" అని పేర్కొన్నారు. పిటిషనర్లలో ఒకరి తరఫు సీనియర్ న్యాయవాది సియు సింగ్ వాదిస్తూ.. బుల్డోజర్ చర్యను నేరాల నిర్మూలన చర్యగా ఉపయోగించకూడదనేది తన ఏకైక ఉద్దేశమని అన్నారు. మైనారిటీలపై బుల్‌డోజర్ చర్య చాలా తక్కువగా ఉంటుందని మెహతా అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. 'వారు ఒకరు ఇద్దరు లేరని.. 4.45 లక్షలు ఉన్నారని తెలిపింది. చివరగా.. కూల్చివేతలకున ఏరారోపణలు ఆధారం కూకూడదని, పౌర నిబంధనలను ఉల్లంఘించిన కేసుల్లో మాత్రమే కూల్చివేతలు జరగాలని కోర్టు స్పష్టం చేసింది. అలాగే కోర్టు అనుమతి లేకుండా ఎలాంటి కూల్చివేతలు చేపట్టరాదన్న గతంలో జారీ చేసిన మధ్యంతరు ఉత్తర్వులను పొడిగించింది



# 68.72% పోలింగ్

## జమ్మూ కశ్మీర్‌లో ముగిసిన ఓటింగ్

## మూడో దశలో రికార్డు స్థాయిలో పోలింగ్


## మూడు దశల్లో కలిపి మొత్తం 64.45%

## జమ్మూ కశ్మీర్ మూడో దశలో 68.72% పోలింగ్

జమ్మూ/శ్రీనగర్, అక్టోబరు1: జమ్మూ-కశ్మీర్‌లో మంగళవారం చివరిదైన మూడో దశ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మూడో దశలో 68.72%, మొత్తంగా(మూడు దశల్లో కలిపి) 64.45 శాతం ఓటింగ్ నమోదైంది. అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లోనూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జమ్మూ, కశ్మీర్‌ల్లోని ఏడు జిల్లాల్లో ఉన్న 40 నియోజకవర్గాల్లో మూడో దళ ఓటింగ్ జరిగింది. ఆర్టికల్ 370 అధికరణం రద్దు కారణంగా తొలిసారి ఓటు హక్కు పొందిన పశ్చిమ పాకిస్థాన్ శరణార్థులు, వాల్మీకీ సమాజ్, గోరా? సామాజిక వర్గం ఓటర్లు ముందుగానే లైన్లలో నిల్చొన్నారు. ఇది 'చరిత్రాత్మక సందర్భమ'ని వారు అన్నారు. కశ్మీరీ శరణార్థుల కోసం ఢిల్లీలో నాలుగు, ఉధంపూర్ జిల్లాలో ఒకటి, జమ్మూలో 19, మొత్తం 24 ప్రత్యేక పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల కోసం 400కుపైగా కంపెనీల దళాలను నియమించారు.

# కాలి నడకన కొండకు పవన్

ధరించారు. అయినప్పటికీ మెట్లు ఎక్కేక్రమంలో పవన్‌లో అలసట కనిపించింది. మధ్యమధ్యలో ఎక్కువ విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. మోకాళ్ల పర్వతం వరకు వేగంగా నడిచారు. అక్కడ కాళ్ల నొప్పి తీవ్రం కావడంతో ఫిజియోథెరపీ తీసుకోవాల్సి వచ్చింది. ఒకదశలో మోకాళ్ల పర్వతం నుంచి వాహనంలో తిరుమలకు వెళతారన్న ప్రచారం జరిగింది. దీనికి అనుగుణంగా సిబ్బందీ అప్రమత్తం అయ్యారు. అయితే, ఏడో మైలు నుంచి నెమ్మదిగా నడుచుకుంటూ రాత్రి 9.20 గంటల ప్రాంతంలో తిరుమలకు చేరుకున్నారు. వాహనాలు సిద్ధంగా ఉంచినప్పటికీ ఆర్టీసీ బస్టాండు వరకు నడిచారు. అప్పటికే అభిమానులు పెద్దఎత్తున చేరుకోవడంతో ఆర్టీసీ బస్టాండు నుంచి వాహనంలో గాయత్రి సదన్‌కు చేరుకున్నారు. రాత్రికి అక్కడే బస చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఆయన శ్రీవారిని దర్శించుకుంటారు. అనంతరం తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రాన్ని పరిశీలిస్తారు. అక్కడ నుంచి గెస్ట్‌హౌసకు చేరుకుంటారు. గురువారం సాయంత్రం తిరుపతిలో జరగనున్న వారాహి సభలో పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడతారు. లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిసిందంటూ నివేదికలు వచ్చిన పేపథ్యంలో పవన్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. సెప్టెంబరు 22 నుంచి 11 రోజుల పాటు ఆయన దీక్షలో ఉన్నారు.



# వందేళ్లు పూర్తి చేసుకున్న జిమ్మీ కార్టర్

వాషింగ్టన్, అక్టోబరు 1: అమెరికా 39వ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మంగళవారంతో నిండు నూరేళ్లు పూర్తి చేసుకున్నారు. 101వ పడిలోకి అడుగుపెట్టారు. తద్వారా అమెరికా అధ్యక్షుడిగా పనిచేసినవారిలో వంద సంవత్సరాలు జీవించిన ఏకైక వ్యక్తిగా రికార్డులకెక్కారు. జిమ్మీ కార్టర్ 1924 అక్టోబరు 1న జార్జియాలో జన్మించారు. 1977-81మధ్యలో అమెరికాకు అధ్యక్షుడిగా పనిచేశారు. 2022లో కార్టర్‌కు నోబెల్ బహుమతి వచ్చింది.

# సూపర్ 6 అమలు చేస్తాం

అడిగి తెలుసుకున్నారు. కష్టసుఖాల్లో టీడీపీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 'ప్రజావేదిక పేదల సేవలో' సభలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని, టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామన్నారు. పేదల జీవితాల్లో వెలుగు చూడాలన్నదే తన సంకల్పమని చెప్పారు. 'పెంచిన పెన్షన్‌ను ఏప్రిల్ నుంచే ఇస్తానని ఎన్నికల్లో చెప్పినట్లు ఒకేసారి రూ.7 వేలు పంపిణీ చేశాను. మన ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే రూ.12,500 కోట్లు పంపిణీ చేశాం. ఏడాదికి రూ.35 వేల కోట్లు ఖర్చవుతుంది. ఈ పథకాన్ని శాశ్వతంగా కొనసాగిస్తాం..' అని తెలిపారు. ఇంకా ఏమన్నారంటే..

**అనుసంధానంతో కరువు, వలసలు ఉండవ్..**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో మిగులు జలాలు రాయలసీమ ప్రాంతానికి వాడుకునే అవకాశం ఉంటుంది. గోదావరి, పెన్నా అనుసంధానం చేస్తే సీమ సస్యశ్యామలమై కరువు, వలసలు ఉండవు. అందుకే పోలవరాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాం. ఈ ప్రాజెక్టును పూర్తి చేసి తద్వారా మిగులు జలాలను రాయలసీమకు మళ్లించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి తీరుతాం. హైదరాబాద్ తరహాలో అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 2019లో టీడీపీని గెలిపించి ఉంటే.. ఇప్పటికే పోలవరం, అమరావతి పూర్తయ్యేవి. ఆ ఎన్నికల్లో ఓటర్లు తప్పు చేసి జగన్‌ను గెలిపిస్తే.. రాష్ట్రాన్ని ధ్వంసం చేయడమే కాదు.. ఖజానాలో చిల్లిగవ్వ లేకుండా మొత్తం దోచుకెళ్లాడు. అందుకే ఆయన్ను ఎస్కోబార్ అన్నాను. మొన్నటి ఎన్నికల్లో నేను, పవన్ కల్యాణ్, బీజేపీ కలిసి పోటీ చేస్తే అపూర్వమైన విజయాన్ని అందించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలి. పరిశ్రమలు రావాలి. జగన్ ఈ రెండింటినీ నిర్వీర్యం చేశారు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. పరిశ్రమలు పెట్టాలనుకున్నవారు భయంతో పారిపోయారు. మళ్లీ మనం అధికారంలోకి వచ్చాక ఈ రెండు రంగాలపై దృష్టి పెట్టాం. సాంకేతికతను సద్వినియోగం చేసుకుని ఇంట్లో ఉంటూ పని చేసుకునేలా వర్క్ ఫ్రమ్ హెూం విధానాన్ని అభివృద్ధి చేస్తాం.

**హామీలు ఒక్కటొక్కటిగా అమలు..**

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తాం. కూటమి అధికారం చేపట్టగానే 16,300 ఉద్యోగాలతో మెగా డీఎస్సీ ఇచ్చాం. డిసెంబరులో పరీక్షలు పూర్తి చేసి ఉద్యోగాలు ఇస్తాం. పింఛన్లు రూ.4 వేలకు పెంచాం. దీపావళి నుంచి ఏటా ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తాం. అన్న క్యాంటీన్లు 175 పెట్టాం. సూపర్ సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేసి పేదలను లక్షాధికారులను చేయాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. డిసెంబరులో స్కిల్ సెన్సస్ పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చి రైతుల భూములతో ఆడుకుంటే మన ప్రభుత్వం రాగానే ఆ యాక్టును రద్దు చేశాం. రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తాం. నాణ్యమైన మద్యం క్వార్టర్ సీసా రూ.99కే అందజేస్తాం. అదే క్రమంలో మద్యం అలవాటు మార్చేసేందుకు రూ.100 కోట్లతో ఓ పథకాన్ని తీసుకొస్తున్నాం. ప్రతి ఇంటికీ 200 యూనిట్లకు సూర్యఘర్ పథకం కింద సోలార్ పవర్ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తాం. వరద బాధితులకు ప్రజలు అండగా నిలిచారు. ప్రభుత్వం రూ.650 కోట్లు ఖర్చు చేస్తే ప్రజలే రూ.436 కోట్లు అందించి ఆదుకున్నారు.

**బాధితులకు అండగా చంద్రన్న**

**అడిగిన వెంటనే ఆటో, ఇల్లు మంజూరు**

పత్తికొండ మండలం పుచ్చకాయలమడలో వితంతు మహిళ తలారి గంగమ్మకు ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు డిగ్రీ పూర్తి చేస్తే.. చిన్న కుమారుడు ఆటో నడుపుతున్నాడు. తనకు ఇల్లు, కొడుకు ఉపాధి కోసం ఆటో ఇవ్వాలని ఆమె కోరగా.. అక్కడే మంజూరు చేస్తూ ఎలక్ట్రిక్ ఆటో అందజేయాలని కలెక్టర్ రంజిత్ బాషాను సీఎం ఆదేశించారు. వృద్ధుడు చింతకాయల వెంకటేశ్ ఇంటికి వెళ్లగా.. తమకు ఉండడానికి ఇల్లు లేదని, ఓ ఇల్లు మంజూరు చేయాలని కోరగా.. చంద్రబాబు స్పందించి ఇంటిని మంజూరు చేశారు. అలాగే పొలంలో బోరుబావి తవ్విస్తానని చెప్పగా.. బోరు తవ్వితే ఉప్పునీళ్లు పడతాయని.. తమకు అది వద్దని ఆ రైతు చెప్పడంతో చలించిపోయిన ముఖ్యమంత్రి.. గ్రామానికి సమీపంలో ప్రవహిస్తున్న హంద్రీ-నీవా కాలువ ద్వారా ఊరంతా సాగునీరు అందిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. పుచ్చకాయలమడను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు.

**పల్లె ప్రగతికి పెద్దపీట**

గ్రామ సీమల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. రాష్ట్రంలో ఒకేరోజు 11,320 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు పెట్టాలని మిత్రుడు పవన్ కల్యాణ్ ఆలోచించారు. ఇది మంచి ఆలోచన అని చెప్పి ముందుకెళ్లాం. దేశంలోనే ఇదో రికార్డు. పల్లె అభివృద్ధికి రూ.990 కోట్లు ఇచ్చాం. కేంద్రం ద్వారా మరో రూ.1,200 కోట్లు ఇచ్చేలా ప్లాన్ చేశాం. ఒకనాడు జనాభా తగ్గాలని నేనే చెప్పాను. ఇప్పుడు జనాభా పెంచుకోవాల్సిన అవసరం ఉంది. పిల్లలు తగ్గిపోవడంతో వృద్ధులు పెరుగుతున్నారు. కొన్ని దేశాలు ముసలిదేశాలుగా మారాయి. రాష్ట్రం ఆ పరిస్థితికి రాకుండా ఉండేందుకు జనాభా పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే ఎన్టీఆర్ వైద్యసేవ పథకాన్ని సరికొత్త విధానంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.



## కట్టిగుత్తిపల్లిలో త్రాగునీటి బోరును ప్రారంభించిన రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**- త్రాగునీటి పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు**

సంబేపల్లి, జనసముద్రం దినపత్రిక అక్టోబర్ ,1

సంబేపల్లి మండలం కట్టిగుత్తిపల్లిలో మంగళవారం త్రాగునీటి బోరును రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. కట్టిగుత్తిపల్లిలో త్రాగునీటి కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతోంది. అంతకుముందు వర్షాలు పడనప్పటి నుంచి నీటి ఎద్దడి నెలకొనడంతో గ్రామానికి నీటి సరఫరా జరుగుతోంది. ఆ గ్రామంలో ఎలాంటి నీటి వనరులు లేవు. గతంలో ఉన్న బోరు ఎండిపోవడం జరిగింది. త్రాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కట్టిగుత్తిపల్లిలో త్రాగునీటి బోరు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. దీనికి ఒక శాశ్వత పరిష్కారం చూపే ఉద్దేశంతో మంత్రిగారు స్వయంగా చొరవ తీసుకొని నూతన బోరు వేయించడం జరిగింది. సదరు బోరును మంగళవారం అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. తమ గ్రామ నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి ఈ సందర్భంగా గ్రామస్తులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఇంచార్జ్ ఈఓపిఆర్డి సునీల్%అ% కుమార్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ, మండల నాయకులు నర్సారెడ్డి, నాగేశ్వర్ నాయుడు, మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కార్యాలయంలో ప్రజా దర్బార్

రాయచోటి మంత్రి కార్యాలయం జనసముద్రం దినపత్రిక అక్టోబర్ , 1

మంగళవారం రాయచోటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో... రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి వర్యులు రాంప్రసాద్ రెడ్డి పార్టీ కార్యాలయానికి అధిక సంఖ్యలో విచ్చేసిన ప్రజల నుండి ఓపికగా సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఆర్థికకేతర అంశాలకు సంబంధించిన చిన్నచిన్న సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించారు. మిగిలిన వాటికి సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించడం జరిగింది. తమ సమస్యలను సావధానంగా ఆలకించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంత్రివర్యులకు అర్జీదారులు తమ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పించనీ కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్

రామాపురం జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 1



శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గౌరవ రవాణా, యువత మరియు క్రీడల శాఖ మంత్రివర్యులు ఆదేశం మేరకు పింఛని కార్యక్రమంలో, సరస్వతి పల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి, అతని సిబ్బందితో కలిసి పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్ ఆయన తో పాటు ఈకార్యక్రమంలోపాల్గొనటీడీపీ కార్యకర్తలు ,వెంకటరమణ , ,పుల్లయ్య, వీరనాగమ్మ ,వీరనాగయ్య, పి. లక్షుమయ్య ఆలయ కమిటీచైర్మన్ , ప్రియతమ నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉంటాడని, అందుచేత నెలకు సంబంధించి రూపాయలు, మరియు 4000 రూపాయలు కలిపి ఇవ్వడం జరుగుతుంది వితంతువులకు,దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వాళ్లకు అన్ని పెంచి ఇవ్వడం జరిగినది ఈ ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పింఛనీ కార్యక్రమము సరస్వతి పల్లె గ్రామంలోని సరస్వతి పల్లె,హరిజనవాడ, నాయిని వారి పల్లి, మరియు ఉడుము వారి పల్లి పింఛనీ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించటం జరిగింది. సరస్వతిపల్లి గ్రామంపంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి అతని సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఏపీ మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కమిటీ చెర్మెన్

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1

మండలం లోని చౌటపల్లి వద్ద ఉన్న మోడల్ స్కూల్ నందు, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు కమిటీ చైర్మన్ మనీ విశ్వనాథ్ ఆయన పిల్లలతో మాట్లాడుతూ మధ్యాహ్నం అన్నం కూరలు , ఏ వారం ఏ ఏ కూరలు వండుతున్నారు అడిగి తెలుసుకున్నారు చుట్టుపక్కల పరిసరాలను, బియ్యం కూరగాయలు నిలువ చేసిన గదిని పరిశీలించారు వంట వారిని పిల్లలకు బాగా వండి పెట్టాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శివశంకర్ రెడ్డి, అధ్యాపకులు, పిల్లలు పాల్గొన్నారు

## గుడివాడ ముఖ చిత్రాన్ని మార్చేందుకు.....నేను చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.01.

లయన్స్ క్లబ్ ప్రగతి వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే.... రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే...క్లీన్ గ్రీన్ గుడివాడలో స్వచ్ఛంద సంస్థలు క్రియాశీలకంగా పని చేయాలి....పరిశుభ్రత పచ్చదనంతో కూడిన.... క్లీన్ అండ్ గ్రీన్ గుడివాడ రూపకల్పనలో ప్రజలను చైతన్యపరిచేలా....స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి క్రియాశీలకంగా పనిచేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. వరల్డ్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా గుడివాడ లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రగతి ఆధ్వర్యంలో డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియోపతి కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం క్లబ్ సభ్యులు.... హోమియో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే రాము కళాశాల ప్రాంగణంలో పూలు,పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.....మొక్కలు నాటడమే కాదు.... వాటి సంరక్షణకు కూడా స్వచ్ఛంద సంస్థలు బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని.... ముఖ్యంగా క్లీన్ గుడివాడ రూపకల్పనలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం అవుతూ.... ప్రజల్లో చైతన్యం నింపేలా అవగాహన కార్యక్రమాలు



నిర్వహించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ ఈవెంట్లో పాల్గొనే తమకు... స్పోర్ట్స్ కిట్స్ సమకూర్చాల్సిందిగా హోమియో విద్యార్థులు ఎమ్మెల్యే రాముకు విజ్ఞప్తి చేశారు..... విద్యార్థులకు అవసరమైన కిట్లను సమకూరుస్తానని ఎమ్మెల్యే రాము విద్యార్థులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు పెద్దు శ్రీకాంత్, చేవూరు జగన్ మోహన్ రావు, పోలసి ఉమయ్య,హోమియో హాస్పిటల్ సూపరిండెటెంట్ సుజాత,లయన్స్ ప్రగతి అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు,కార్యదర్శి అన్నే నవీన్,క్లబ్ జిల్లా నాయకులు డాక్టర్ భవాని శంకర్. రామదేని వేణుబాబు,సనక సుబ్బారావు,ఆర్. మురళీధర్ రావు, హోమియో కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు.

జనసముద్రం న్యూస్ మాచర్ల. అక్టోబర్ 01. మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో, వరుసగా నాలుగో నెల ఇంటి వద్దకే వచ్చి, ఒకటో తారీఖునే వితంతువులకి రూ.4 వేల, వికలాంగులకు 6000 పింఛన్ దారులకు వారి ఇంటి వద్దకే వచ్చి పింఛన్ పంపిణీ చేస్తున్న మంచి మనసున్న ప్రభుత్వం అని, మాచర్ల పట్టణంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొందర్లో రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించబోతుంది ఎన్డీఏ ప్రభుత్వం అని తెలిపారు. దీపావళికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా సోదరి మణులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చి వారి అభివృద్ధికి అండగా ఉంటుంది ఎన్డీఏ ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్ర నిరుద్యోగ యువత కోసం 16437 మెగా డీఎస్సీ పోస్టుల భర్తీకి సంసిద్ధంగా ఉంది మన ఎన్డీఏ ప్రభుత్వమని వెల్లడించారు. మాచర్ల నియోజకవర్గానికి సంక్షేమానికి, అభివృద్ధికి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ఐటీ కంపెనీలు మాచర్ల కి రప్పించి దాదాపు 800 మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి బంగారు బాటకు ఆసరాగా నిలిచారు అని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో మాచర్ల నియోజకవర్గం లోని నిరుద్యోగ యువత యువకుల కోసం ఇలాంటి మరెన్నో మెగా జాబ్ మేళాలు నిర్వహించి ప్రతి ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం అవకాశం కల్పించడానికి కృషి చేస్తున్నారు మన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అని వెల్లడించారు.



## రాయచోటి నియోజకవర్గం ,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు,కార్యకర్తలకు విజ్ఞప్తి

రాయచోటి పార్టీ కార్యాలయం జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 1





సమావేశం తేదీ : 02-10-2024 సమయం ఉదయం :09 .00 గంటలకు భుధవారం రాయచోటి, తెలుగుదేశం పార్టీ కార్యాలయం, మండిపల్లి భవన్ , నందు ,2024- 25 సంవత్సరానికి గాను, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు శిక్షణా కార్యక్రమం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మరియు టీడిపి యువ నాయకులు శ్రీ డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించూచున్నారు, కావున ఈ సమావేశంకు, మండల ఇంచార్జి లు ,గ్రామ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జి లు, బూత్ కమిటీల మెంబెర్స్,పట్టణ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాలలో పదవులు కలిగిన వారు అందరూ పాల్గొని,, ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని, కోరుచున్నాము.



## ప్రజలకు మేలు చేయాలన్న ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### ఎమ్మెల్యే రామును మర్యాదపూర్వకంగా కలిసిన గుడివాడ ఎక్సైజ్ సీఐ.... అధికారులు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.01.

ప్రజలందరికీ మంచి చేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూట్టమీ ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా.... ప్రజలకు మేలు చేసేలా అధికారులు పనిచేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. గుడివాడ ఎక్సైజ్ సీఐగా బాధ్యతలు చేపట్టిన పి. వెంకటరమణ, గుడివాడ, నందివాడ ఎస్సైలుగా బాధ్యతలు చేపట్టిన హేమ సుష్మిత,ఆశాలతలు మంగళవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రామును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాఖపరమైన అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.... ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా.... విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే రాము తదితరులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాముకు అధికారులు పుస్తకాలు ..... జ్ఞాపికాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.



## సాగర్ ప్రాజెక్ట్ సి అండ్ బి ఏఈఈ గా హిమబిందు

విజయపురిసౌత్, జన సముద్రం న్యూస్, అక్టోబర్ 1.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్యాంప్స్ అండ్ బిల్డింగ్స్ ఏఈఈ గా బి.హిమబిందు మంగళవారం నియామక బాధ్యతలు స్వీకరించారు.హిమబిందు మాచర్ల పీడబ్ల్యూడీ కాలనీ లో క్యాంప్స్ అండ్ బిల్డింగ్స్ ఏఈఈ గా విధులు నిర్వహించి సాగర్ కు బదిలీ అయ్యారు.అలాగే ఇప్పటివరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్యాంప్స్ అండ్ బిల్డింగ్స్ ఏఈఈ గా పనిచేసిన కెవి కోటేశ్వరరావు మాచర్ల డిజైన్స్ కు బదిలీ అయ్యారు.మెయిన్ కెనాల్ మనోటరింగ్ ఏఈఈ గా వెంకట సుబ్బయ్య,సాగర్ ప్రాజెక్ట్ గేట్స్ ఏఈఈ గా అనిత శ్రీ బాధ్యతలు చేపట్టారు.వాటర్ సప్లై ఏఈఈ గా పనిచేసిన లక్ష్మీనారాయణ దుగ్గిరాలకు,మెయిన్ కెనాల్ మనోటరింగ్ ఏఈఈ యుగంధర్ వినుకొండకు,సాగర్ ప్రాజెక్ట్ గేట్స్ ఏఈఈ బాబూమియా నెల్లూరు లోని సోమశీలకు బదిలీ అయ్యారు.



## చేతుల పరిశుభ్రత తోనే ఆరోగ్యం : సీఐ గురుప్రసాద్

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 1, పల్నాడు జిల్లా, వినుకొండ మండలం.

మండల పరిధిలోని చీకటీగలపాలెం లోని ఏపీ మోడల్ స్కూల్ నందు ఐటీసి ఆధ్వర్యంలో విద్యార్థులకు చేతుల పరిశుభ్రత గురించి అవగాహనా మరియు డెమో కార్యక్రమం 1.10.2024 అనగా మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఓ మాడెబోయిన గురు ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండాలని తెలుపుతూ మల విసర్జన తరువాత మరియు భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులను ఆరు స్టెప్పులు ద్వారా శుభ్రపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ ఏసోబు, పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



## గ్రామసభల సమాచారాన్ని ముందస్తుగా ప్రజలకు ప్రకటించాలి. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక

జన సముద్రం న్యూస్,01అక్టోబర్,అనంతపురం. బుక్కరాయసముద్రం : మండల తశీల్దార్ నిర్వహించే గ్రామ సభ సమాచారాన్ని ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని కోరుతూ సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తేజ్యోత్స్న గారికి ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 791 జీవో ప్రకారం గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలను గురించి గ్రామీణ ప్రాంత ప్రజలకు ముందస్తుగా దండోరాలు ద్వారా ముందస్తు సమాచారం అందజేయలన్నారు. స్థానిక ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మండల వ్యాప్తంగా అన్ని గ్రామసభలు ఒకేసారిగా నిర్వహించడం వల్ల గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు హాజరు కావడానికి అవకాశం ఉండదన్నారు. అందువల్ల ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క రోజు గ్రామ సభను నిర్వహించి స్థానిక సమస్యలు గుర్తించి పరిష్కరించాలని గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు అల్తాఫ్, కోశాధికారి టీవీ రెడ్డి, సహాయ కార్యదర్శి కె.ఎల్.యం. ప్రసాద్, సామాజిక కార్యకర్త రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల సవరణ ప్రక్రియలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

రాయచోటి కలెక్టరేట్ జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 1

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఓటర్ల సవరణ ప్రక్రియలో పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్... విజయవాడలోని తన కార్యాలయం నుంచి ఓటర్ల సవరణ ప్రక్రియ - 2025, ప్రతి ఇంటికి వెళ్లి చేసే సర్వే ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలలో మార్పులు చేర్పులు, స్వీప్ కార్యక్రమాలు, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, అన్నమయ్య జిల్లాలో ఇంటింటికి వెళ్లి చేసే సర్వే ప్రక్రియ 99.59% పూర్తయిందని, వివిధ ఫారముల క్లియరెన్స్లో పెండింగ్ కొంత ఉందని, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించామని, స్వీప్ కార్యక్రమాల కొరకు నోడల్ అధికారిని ఏర్పాటు చేసినట్లుగా రాష్ట్ర ఎన్నికల అధికారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభను విజయవంతం చేయాలి... డి ఎల్ పి ఓ పార్వతి

### - ప్రత్యేక ఆహ్వానితులు జిల్లా కలెక్టర్, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి హాజరు

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్, రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1



మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గాంధీ జయంతి సందర్భంగా రేపు ఉదయం 10 గంటలకు జరగబోయే గ్రామ సభను విజయవంతం చేయాలని డి ఎల్ పి ఓ పార్వతి తెలిపారు ఈ సందర్భంగా ఈరోజు లక్కిరెడ్డిపల్లి లోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఆమె సెక్రటరీలు, ఎంపీడీవో వెంకటరమణారెడ్డి , పిఓపిఆర్డి పట్నాయక్ లతో సమావేశం ఏర్పాటు చేసి రేపు ఉదయం జరగబోయే గ్రామ సభను విజయవంతం చేయడానికి మండల అధికారులు అందరూ ముందుండి విజయవంతం చేయాలని సూచించారు. సబ్ కి యోజన సబ్కా వికాస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డిపిఓ ధనలక్ష్మి ఈ సభకు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సెక్రటరీలు సర్పంచులు విద్యార్థిని విద్యార్థుల తొ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి సభను జయప్రదం చేయాలని ఆమె కోరారు. గ్రామపంచా యతీల, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛభారత్,ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం తడితరవిషయాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. కావున లోని అన్ని శాఖల అధికారులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె సూచించారు.



## నేడుజరగబోవు గ్రామ సభను జయప్రదం చేయండి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, మంత్రి మండిపల్లి

లక్కిరెడ్డిపల్లి మండలం లో అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా అనగ రేపు గ్రామ సభను ఎండిఓ ఆఫీస్ ఆవరణంలో నిర్వహిస్తున్నారు,. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మాత్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు జిల్లా కలెక్టర్ గారు, అన్నమయ్య జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారు ఈ కార్యక్రమానికి మండల ప్రజలు, తెలుగుదేశం కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు పాల్గొని సభను జయప్రదం చేయాలని మండల నాయకులు యనమల మదనమోహన్ , రాజంపేట డాక్టర్ సెల్ అధ్యక్షుడు షఫీ నాయక్, ఆరిఫ్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు.

# విద్యార్థులను ఆదరించిన వాసవి క్లబ్, మొక్కల పెంపకానికి విత్తనాలు అందజేత

**పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత**

**స్థానిక సేవా సంస్థలు కృషి అభినందనీయం సభలో : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**





జనసముద్రంన్యూస్, అక్టోబర్ 1, పల్నాడు జిల్లా, కారంపూడి టౌన్.

కారంపూడి పట్టణం నందు బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ పర్యావరణ పరిరక్షణ పిలుపుమేరకు కారంపూడి వాసవి క్లబ్ తయారు చేపించిన మొక్కల పెంపకానికి విత్తనాలు, సీడ్స్ బాల్స్ ను ముఖ్య అతిథి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా పర్యావరణవేత్త కొమెరా అంకారావుజాజి కి మంగళవారం అందజేయడం జరిగింది. ఈ సభా కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, బిస్కెట్స్ ప్యాకెట్స్ ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఇంట్లో పుట్టినరోజున గానీ, మ్యారేజ్ డే రోజున గాని గుర్తుగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి అని, మనకు ఆక్సిజన్ చాలా అవసరం ఉంటుందని అందరూ మొక్కలు పెంచాలని తెలియజేశారు. స్థానిక సేవా సంస్థలు అనేక సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమని కొనియాడారు. సేవా కార్యక్రమానికి వచ్చిన ముఖ్యఅతిథి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ని షీల్డ్ తో వాసవి క్లబ్ వారు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పొట్టి హనుమంతరావు, జిల్లా గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం , ప్రధాన కార్యదర్శి తవ్వ నాగమల్లేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ప్రసాదరావు, అడిషనల్ వైస్ గవర్నర్ భవిరిశెట్టి రామారావు ,ముచ్చర్ల రామ కోటేశ్వరరావు జోన్ చైర్మన్ వంకాయల కృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షులు కర్నాటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఆతుకూరి భాస్కర్, ట్రెజరర్ వెచ్చా మహేష్, హెచ్ ఎం జి .అనంతశివ మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు, కారంపూడి మండల మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య సోదరులు, ఆర్యవైశ్య యవజనలు, కారంపూడి పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# పల్నాడు రాజకీయాల్లో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు

**ఒకే ఇంటి నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలుగా ఎన్నిక**

**నాడు ప్రజాసేవకై అమ్మ.. నాన్న జూలకంటి నాగిరెడ్డి, దుర్గాంబ, నేడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి**




జనసముద్రంన్యూస్, అక్టోబర్ 1, పల్నాడు జిల్లా,మాచర్ల .

బ్రహ్మానాయుడు ఏలిన పల్నాడు ప్రాంత రాజకీయలలో జూలకంటి కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పవచ్చు. పల్నాడు ప్రాంతంలో జూలకంటి కుటుంబం అనగానే ముందుగా గుర్తొచ్చే పేరు జూలకంటి. నాగిరెడ్డి. పల్నాడు ప్రజలు నాగిరెడ్డిని పల్నాటి బాలచంద్రుడిగా పిలుచుకుంటూ ఉంటారని పెద్దలు చెప్తుంటారు. సహజంగా ఒక ఇంట్లో ఒకరు ఎమ్మెల్యేగా ఎన్నిక అవ్వడం గొప్ప విషయం అలాంటిది పల్నాడు చరిత్రలో ఒకే ఇంటి నుండి ముగ్గురు ఎమ్మెల్యేలుగా ఎన్నికకావడం గొప్ప వరమని చెప్పవచ్చు. 1967 నుంచి జూలకంటి కుటుంబం రాజకీయలలో తనదైన ముద్ర వేస్తూ వచ్చింది. పల్నాడులో కీలకమైన మాచర్ల, గురజాల నియోజకవర్గలలో శాసనసభ్యులుగా పనిచేసే అవకాశం ఆ కుటుంబానికే దక్కిందని చెప్పవచ్చు. నాడు అమ్మ జూలకంటి. దుర్గంబ , నాన్న జూలకంటి. నాగిరెడ్డి నేడు తనయుడు జూలకంటి. బ్రహ్మానందరెడ్డి జూలకంటి కుటుంబ నేపథ్యం ఇది. ప్రస్తుత మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రాహ్మానందరెడ్డి తండ్రి జూలకంటి. నాగిరెడ్డికి పల్నాడు ప్రాంతంలో ఎంతో మంచి పేరు ఉంది. ఆయనను పల్నాడు ప్రాంత వసులు ముద్దుగా పల్నాటి బాలచంద్రుడు, పల్నాటి పులి గా అభివర్నిస్తారు. పల్నాడు జిల్లా వెల్దుర్తికి చెందిన జూలకంటి. నాగిరెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. అయన సొంత ఊరు వెల్దుర్తి కావడంతో సొంత ఊరు నుండే రాజకీయన్ని మొదలుపెట్టారు. ప్రజలకు దెగ్గరగా ఉంటూ నిజాయితీతో పనిచేసారని ఇప్పటికి అయన గురించి నిత్యం ప్రజలు చెప్పుకోవడం విశేషం. ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదప్రజలకు సహాయం చేయడంలో జూలకంటి . నాగిరెడ్డి పల్నాడు ప్రాంతంలో మంచి పేరు తెచ్చుకున్నారని చెప్పవచ్చు. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే మాచర్ల నియోజకవర్గంలో ఆ రోజులలో జూలకంటి. నాగిరెడ్డి స్వాతంత్ర అభ్యర్ధిగా పోటీ చేసారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా గుర్తింపు ఉన్నప్పటికి అలాంటి సమయంలోనే నాగిరెడ్డి స్వాతంత్ర అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. అవినీతి మారక లేని జూలకంటి. నాగిరెడ్డిని గుర్తించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి. తారకరామారావు 1983లో జూలకంటి. నాగిరెడ్డికి టీడీపీ తరపున గురజాల నియోజకవర్గం నుండి పోటీ చేసే అవకాశం కల్పించగా జూలకంటి. నాగిరెడ్డి టీడీపీ నుండి విజయం సాధించారు. జూలకంటి కుటుంబం దీర్ఘకాలం నుండి పల్నాడు రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించింది. ఆ తరువాత 1999 లో జూలకంటి. బ్రహ్మానందరెడ్డి తల్లి జూలకంటి. దుర్గంబ మాచర్ల టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి సమీప కాంగ్రెస్ అభ్యర్థి పిన్నెల్లి. లక్ష్మరెడ్డి పై 1951 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. తాజాగా 2024 ఎన్నికలలో జూలకంటి. కుటుంబం నుండి తెలుగుదేశం టికెట్ దక్కించుకున్న జూలకంటి. బ్రహ్మానందరెడ్డి సమీప వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి పై 33,318 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడంతో పల్నాడు రాజకీయ చరిత్రలో జూలకంటి కుటుంబానికి ప్రత్యేక విశిష్టత లభించింది. జూలకంటి కుటుంబం నుంచి ఒకే ఇంట్లో ముగ్గురు ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావడం గొప్ప విషయంగా చెప్పవచ్చు. దీనితో పల్నాడు ప్రజలు నాడు ప్రజాసేవకై అమ్మ.. నాన్న... నేడు బ్రహ్మానందరెడ్డి అని పల్నాడు ప్రజలు భావిస్తున్నారు.



## చెకుముకి విజేతలకు బహుమతులు

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1 మండలంలోని జిల్లా జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన వేదిక చెకుముకి ప్రతిభ పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ ప్రతిభా పరీక్షలో గెలుపొందిన విజేతలకు స్కూల్ కమిటీ చేర్మెన్ విజయమోహన్ చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో స్కూల్ హెడమాస్టర్ వెంకటేశ్వర్లు, టీచర్స్, మాసూద్ తదితరులు పాల్గొన్నారు



## పసుపులేటి బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో శుభ్రత పరిశుభ్రత పై అవగాహన.

మాచర్ల, జన సముద్రం న్యూస్ అక్టోబర్ 1.

ఈరోజు తాళ్లపల్లి గ్రామంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం గ్రామ సర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నిర్వహించబడింది. దీనిలో భాగంగా శుభ్రత పరిశుభ్రత ప్లాస్టిక్ నిషేధం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థినీ విద్యార్థుల కు శుభ్రత పరిశుభ్రత గురించి పరీక్ష నిర్వహించడం జరిగినది. ఈ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు ప్రతి తరగతికి మొదటి రెండు బహుమతులు అందజేయడం జరిగింది. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సంఘమిత్ర రీఛార్జ్ ట్రైనింగ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ వారు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం శ్రీనివాస నాయక్ స్కూల్ టీచర్స్ మాస్టర్స్ మరియు సంఘమిత్ర రీసెర్చ్ ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ వారి మేనేజర్ %ఎ% కోటేశ్వరరావు , సచివాలయం సిబ్బంది గ్రామ నాయకులు ప్రజలు శానిటేషన్ వర్కర్స్, గ్రామ నాయకులు బట్టు సత్యనారాయణ ,పగడాల నాగేశ్వరరావు, చింతకాయల ఆంజనేయులు ,జూపూడి శివ తదితరులు పాల్గొన్నారు.




## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, మహా న్యూస్ తరపున సర్టిఫికెట్లు అందజేసిన మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.

### - 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు.

జనసముద్రం న్యూస్ కారంపూడి అక్టోబర్ 01.

కారంపూడి పట్టణంలోని రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో మహా న్యూస్ చేపట్టిన మహా వందనం కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో స్కూల్ డైరెక్టర్స్ వెంకట రావు, రామలింగారెడ్డి మరియు తెలుగుదేశం పార్టీనాయకులు, పాల్గొనడం జరిగింది. సర్టిఫికెట్లు పొందిన రెయిన్ బో ఇంగ్లీష్ మీడియంస్కూల్, సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం, కస్తూర్బా గాంధీ, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డిఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కారంపూడి నుండి ప్రైజ్ మనీ లక్ష రూపాయలు బహుమతి కొట్టాలని, అన్ని స్కూల్స్ విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. మహా న్యూస్ చేపట్టిన మహా వందనం కార్యక్రమం చాలా బాగుందని దేశభక్తి గురించి పిల్లల్లో అవగాహన కల్పిస్తూ మహా న్యూస్ చైర్మన్ మారేళ్ల వంశీకృష్ణకి, జిల్లా స్టాఫర్ రాజేష్ కి మహా న్యూస్ నియోజకవర్గ రిపోర్టర్లకు, ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# త్వరలో నూతన మద్యం పాలసీ అమలు

## మద్యం నోటిఫికేషన్ త్వరలో విడుదల చేయనున్న ప్రభుత్వం : జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 1, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.

మద్యం నోటిఫికేషన్ ను ప్రభుత్వం త్వరలో విడుదల చేయనుందని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ కట్టుదిట్టంగా, భద్రతా చర్యలు పాటిస్తూ, పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావివ్వక అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. సోమవారం మద్యం దుకాణాల పాలసీపై జిల్లా కలెక్టర్ సంబంధిత ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలను కేటాయించుటకు గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నదని చెప్పారు. ఇందులో భాగంగా జిల్లాలో 129 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించబోతున్నామన్నారు. దరఖాస్తు చేయు వ్యక్తులు సదరు మద్యం దుకాణాలకు సంబంధించిన ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దరఖాస్తులు చేసుకోవచ్చునని అన్నారు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలన్నీ కూడా గెజిట్ వచ్చిన తరువాత అన్ని వివరించడం జరుగుతుందని చెప్పారు. ఇందుకు సంబంధించి జిల్లా ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ మరియు లాటరీ నిర్వహించు విధానంను కలెక్టర్ గారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ కట్టుదిట్టంగా, భద్రతా చర్యలు పాటిస్తూ, పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావివ్వక అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## బాల్యవివాహాలపై ప్రజల్లో అవగాహన పెరగాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

జనసముద్రం న్యూస్,01అక్టోబర్,అనంతపురం. బాల్యవివాహాల నిర్మూలన కోసం నిర్మించిన బడి పిలుస్తోంది లఘు చిత్ర పోస్టర్లను అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దాలు గడిచినా ఇంకా బాల్య వివాహ వ్యవస్థ రద్దు కాకపోవడానికి ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు . బాలిక తల్లిదండ్రులలో అవగాహన పెరగాలంటే ఇలాంటి లఘు చిత్ర ప్రదర్శన ద్వారా సాధ్యమవుతుందని, ఇలాంటి లఘు చిత్రాలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా లఘు చిత్ర యూనిట్ అభినందించారు.ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకులు తరిమెల రాజు, నటులు కేపీ రాజు ,సాకే సుధాకర్ ,మనోహర్ ,శంకర్ రెడ్డి ,సుధాకర్ రాజు ,ప్రశాంత్ ఎస్సీ ఎస్టీ మోనిటరింగ్ కమిటీ నాయకులు ఇమామ్ ,ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సోసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కే. అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు




## పామిడి లో "జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ కార్యక్రమం"

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 01 ( పామిడి )



పామిడి పట్టణం లోని స్థానిక ప్రభుత్వ గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు జన విజ్ఞాన వేదిక మరియు ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పామిడి పోలీస్ శాఖ అధికారి సీఐ యుగంధర్, మరియు జన విజ్ఞాన వేదిక రాష్ట్రప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్, ఈ కార్యక్రమనికి హాజరయ్యారు.ఈ సందర్బం గా వారు మాట్లాడుతూ విద్యార్థి, దశ నుంచే రక్తదానం, చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్,యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకట నారాయణరెడ్డి, అభయ బ్లడ్ డోనార్స్ అధ్యక్షులు షామీర్, ఓబిరెడ్డి, తదితరులు ఈ కార్యక్రమం లో హాజరయ్యారు.



## అవ్వ, తాత లకు పెన్షన్ పంపిణీ చేస్తున్న పామిడి మండల కన్వీనర్

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 01 ( పామిడి రూరల్ ) గుంతకల్లు నియోజకవర్గం, పామిడి మండలం, పరధి లోని పోగరురు గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం. వరుసగా నాలుగో నెల ఇంటి వద్దకే వచ్చి, ఒకటో తారీఖు నందు అవ్వ, తాతల కి అక్కా, చెల్లెమ్మలకు, దివ్యాంగులకు, రూ.4 వేల రూపాయలు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పామిడి ఇంచార్జ్, స్థానిక నాయకులు ఆదేశాల మేరకు, స్థానిక పామిడి మండల కన్వీనర్, ముసలి రెడ్డి, మరియు గ్రామ సచివాలయ అధికారులు, స్థానిక టీడీపీ నేతలు ఆదేశాల మేరకు మండల కన్వీనర్ ముసలి రెడ్డి, నాగ ఓబులేష్, మరియు గ్రామ సచివాలయం సిబ్బంది పెన్షన్ పంపిణీ చేశారు.



## స్థానిక టీడీపీ నాయకుడు "ఆర్ ఆర్ రమేష్" ని కలిసిన నూతన హౌసింగ్ ఏఈ

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 01 ( పామిడి )

అనంతపురం జిల్లా, పామిడి పట్టణం కు కొత్తగా వచ్చినటు వంటి నూతన హౌసింగ్ ఏ ఈ పామిడి పట్టణం, టీడీపీ స్థానిక నాయకుడు ఆర్ ఆర్ రమేష్ ను తన స్వగృహం నందు, ఆర్ ఆర్ రమేష్ ని శాలువా తో సన్మానించి, మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. నూతన హౌసింగ్ ఏఈ మారుతి, మరియు తోటి సిబ్బంది, ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ, మండల టీడీపీ, సీనియర్ నాయకులు, మరియు బీజేపీ, జనసేన, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం లో హాజరయ్యారు





## కారంపూడి లో మొదటి రోజే 90శాతం పింఛన్లు పంపిణీ

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 1, పల్నాడు జిల్లా, కారంపూడి.

కారంపూడిలో 90% మొదటి రోజే పింఛన్ల పంపిణీ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది అని కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షులు కటికల బాలకృష్ణ పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ మొదటి రోజే 90% అందజేసిన ఘనత జూలకంటి బ్రహ్మారెడ్డి కే దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ లలో "పొలం పిలుస్తుంది కార్యక్రమం" చేపట్టిన వ్యవసాయశాఖ అధికారులు

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 01 ( పామిడి రూరల్ ) పామిడి మండల,

పరధి లోని నీలూరు,తంబళ్ళపల్లి, గ్రామాల్లో పొలం పిలుస్తోంది.కార్యక్రమం మంగళవారం రోజు మండల వ్యవసాయ శాఖ అధికారి లీనావసుంధర, ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అధికారిగా గుత్తి ఎడిఎ వెంకటరాముడు, పాల్గొని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు సదస్సులో వారు మాట్లాడుతూ పత్తి, వరి, ఆముదం, కందిపంట ల దిగుబడులు వాటి ఆవశ్యగతల గూర్చి రైతులకు అవగాహన కల్పించారు.పత్తి పంటలో గులాబీ రంగు, పురుగు రాకుండా ఎకరాలకు 10 లింగాకర్షక బుట్టలు పెట్టాలని తెలిపారు. కొర్ర పంట తక్కువ కాలపరిమితి కల్గిన గరుడ సూర్య, రకాల విత్తనాలను సాగు చేసుకొనుట మంచిదన్నారు. ఆముదం పంటలకు ఐసిహెచ్-5ఐసిహెచ్-6ఐసిహెచ్-66 రకాలను విత్తుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు గీతా లక్ష్మణ్, బాస్కర్, శ్రీనివాసరావు,వర్ష,రామాంజనేయులు, తోటి సిబ్బంది రైతులు ఈ కార్యక్రమం లో హాజరయ్యారు.



## చేతుల పరిశుభ్రత తోనే ఆరోగ్యం : సీఐ గురుప్రసాద్

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 1, పల్నాడు జిల్లా, వినుకొండ మండలం.

మండల పరిధిలోని చీకటీగలపాలెం లోని ఏపీ మోడల్ స్కూల్ నందు ఐటీసి ఆధ్వర్యంలో విద్యార్థులకు చేతుల పరిశుభ్రత గురించి అవగాహనా మరియు డెమో కార్యక్రమం 1.10.2024 అనగా మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఓ మాడెబోయిన గురు ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండాలని తెలుపుతూ మల విసర్జన తరువాత మరియు భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులను ఆరు స్టెప్పులు ద్వారా శుభ్రపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ ఏసోబు, పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



## మద్యం పాలిసి లో గౌడ్ లకు గౌరవం

### కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

### జీలుగుమిల్లి గౌడ సంఘం అధ్యక్షులు చిట్టి బొమ్మ సతీష్ గౌడ్

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి జీలుగుమిల్లి.అక్టోబర్ 1.ఎపి లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలిసీ లో గౌడ్ లకు రిజర్వేషన్ ప్రాతిపాధికలో కేటాయించడం పట్ల జీలుగుమిల్లి మండల గౌడ్ సంఘం అధ్యక్షులు చిట్టి బొమ్మ సతీష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రం లో గౌడ్ జాతికి పెద్ద పీట వేయడం లో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం జాతి మొత్తానికి ఆనంద దాయకం గా ఉందన్నారు. కల్లు గీత వృత్తిగా చేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్న గౌడ్ ప్రజానీకం మొత్తం కూటమి ప్రభుత్వానికి ఋణ పడి ఉండాలన్నారు.



## తాపీ కార్మికుడు బత్తుల కోటేశ్వరరావుకు రూ.3వేలు ఆర్థిక సాయం

### నగదును అందజేసిన గాజులు చెన్నయ్య

జనసముద్రంనన్యూస్, మాచర్ల,అక్టోబర్ 01, పల్నాడు జిల్లా.

విధి నిర్వహణలో గాయపడిన కార్మికుడు బత్తుల కోటేశ్వరరావుకు పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాజుల చెన్నయ్య మంగళవారం ఆర్థిక సాయం చేశారు. ఈసందర్భం గా గాజులు చెన్నయ్య మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రతి కార్మికుడు యూనియన్ సభ్యత్వాన్ని పొంది ఉండాలని, యూని యన్ లో సభ్యత్వం ఉన్నవారికే ప్రభుత్వ పథకాలతో పాటు యూనియన్ అందించే ప్రత్యేక రాయి తీలు వర్తిస్తాయన్నారు. ఈ క్రమంలోనే గాయపడిన కార్మికుడు కోటేశ్వరరావుకు రూ. 3వేలు ఆర్థిక సాయం అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బత్తిన శ్రీను, షేక్ మౌలాలి, బత్తుల వెంకటస్వామి, బత్తిన వెంకటేశ్వర్లు, షేక్ జబ్బార్, తిమ్మరాజు, ఉప్పుతోళ్ళ అంజి, ఉప్పాల మట్టయ్య, బత్తుల మల్లికార్జునరావు, రమణయ్య, నాగ బొజ్జ పాల్గొన్నారు.



## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎం.ఆర్.ఓ జియా ఉల్ హక్

జనసముద్రంన్యూస్, మాచర్ల రూరల్, అక్టోబర్ 01, పల్నాడు జిల్లా.

ప్రజలకు సేవలందించడంలో సచివాలయ ఉద్యోగులు అలసత్వం వహిస్తే సహించేది లేదని మండల రెవెన్యూ అధికారి షేక్ జియా ఉల్ హక్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని కంభంపాడు సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఎంఆర్వో జియా ఉల్ హక్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. నిబంధనలకు లోబడి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలన్నారు. కొత్త ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ, సచివాలయంలో సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. ఈ తనిఖీలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయో వృద్దులు) జీవన శైలీ మార్చుకోవాలి

## వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ నెంబర్ 14567

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 1

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయో వృద్దులు) వీలుంటే తమ జీవనశైలిని మార్చుకోవాలన్నారు, అదనపు కలెక్టర్, మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయోవృద్ధులు) తమ జీవన శైలిని మార్చుకోవాలన్నారు, స్మార్ట్ ఫోన్, కంప్యూటర్, ల్యాప్టాప్, తదితర ఆన్లైన్ సేవలు వినియోగించుకుంటే తమ పని తాము చేసుకున్నట్లు ఉంటుందని వీలున్న వయోవృద్ధులు సేవలను వినియోగించుకోవాలన్నారు,ప్రతి ఒక్కరూ సీనియర్ సిటిజన్స్ లను గౌరవించాలని, వారి ద్వారానే మనందరం ప్రస్తుతం ఉన్నామని తెలిపారు, సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 1 వరకు ఈ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని, వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన సీనియర్ సిటిజన్స్ గుర్తించి వారిని సన్మానించామ్మన్నారు , వారి గౌరవార్ధం ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు, వయోవృద్ధులకు ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వారి సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ 14567 కు కాల్ చెయ్యాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు,తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, జడ్పీ సీఈవో నర్మద, అడిషనల్ డిఆర్డిఓ శాంతి కుమారి, సిడిపిఓలు శిరీష, కమల, విజయలక్ష్మి, ఎల్లమ్మ, లక్ష్మి, సంబధిత శాఖల సిబ్బంది చంద్ర శేఖర్, సాగంగం, తదితరులు పాల్గొన్నారు,



# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ

జన సముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హైదరాబాద్ లోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులతో రాజేందర్ రావు మాట్లాడారు. పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. మంత్రి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# అక్టోబర్ 20న ఐ ఎఫ్ టి యు విలీన సభను జయప్రదం చేయండి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1

మహబూబాబాద్ జిల్లా పట్టణ పరిధిలో భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) గత 40 సంవత్సరాలుగా కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడుతున్న ఐఎఫ్టియు అక్టోబర్ 20వ తారీకున ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) లో విలీనం కానుందని ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపెల్లి రవి, బిళ్ళ కంటి సూర్యులు అన్నారు. జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ లో నేడు అక్టోబర్ 20న హైదరాబాదులో జరుగు ఐఎఫ్టియు విలీన సభ పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రంగాల కార్మికుల మద్దతుతో సుమారు లక్ష వరకు సభ్యత్వం కలిగి ఉన్న ఐఎఫ్టియు దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలలో సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గ హక్కుల కోసం చాలా చురుకుగా పనిచేస్తున్న టియుసిఐ లో విలీనం కార్మిక వర్గ పోరాటాలకు నూతన ఉత్తేజాన్ని ఇస్తుందని అన్నారు. నేడు కేంద్రంలో మోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు దేశంలోని కోట్లాదిమంది శ్రమజీవులను సామాన్య మధ్యతరగతి ప్రజానీకాన్ని చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని వారు అన్నారు. కార్మిక వర్గానికి 8 గంటల పని 12 గంటలకు పెరుగుతుందని,మహిళా కార్మికులు రాత్రి వేళల్లో కచ్చితంగా పనిచేయాలనే నిబంధన అమలవుతుందని,వందలాది మంది కార్మికులు ఉంటేనే యూనియన్ ఏర్పాటు చేసుకోవాలని ఆ లేబర్ కోడ్స్ లో ఉన్నదని అన్నారు.కార్మిక హక్కులు పూర్తిగా రద్దయి కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలను మాత్రమే పరిరక్షించే విధంగా రూపొందించారని అన్నారు. నూతన న్యాయ చట్టాలు సైతం కార్మిక హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని తెలిపారు. సంఘం పెట్టుకునే హక్కు,వేతనాలు పెంచమని అడిగే హక్కు, సమ్మె చేసే హక్కును కోల్పోతున్న కార్మిక వర్గం ఐక్యంగా పోరాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన అనేక హక్కులను కాపాడుకోవాలని అన్నారు. జీవించే హక్కును కాలరాస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలతో పాటు దూసుకొస్తున్న పాసిస్ట్ ప్రమాదాన్ని ఎదుర్కోవటానికి శ్రమజీవులు ముఖ్యంగా కార్మిక వర్గం సంఘటిత పడాలని, సంగ్ పరివారశక్తుల కుట్రను ఓడించాలని అన్నారు. ఐఎఫ్టియు దేశ ప్రయోజనాల కోసం కార్మిక వర్గ హక్కుల కోసం విలీనం అవుతున్న టి యు సి ఐ సంఘాన్ని బలోపేతం చేయడానికి కార్మిక వర్గం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య తోపాటు పై%శీ%ల్ల యాకయ్య, రాజు,రామదాసు, పవన్, శివ,నరేష్,కళ్యాణ్,అశోక్,అంజి సతీష్, నగేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహబూబాబాద్ మున్సిపాల్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం..పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 1

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో లోకల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మున్సిపల్ కార్యాలయం విధివిధానాలు, అస్తవ్యస్తమైన నా పరిణామాలు, అధికారులు మారాలి లేదు అంటే మాత్రం చర్యలు వేరే విధంగా ఉంటాయన్నారు, వారి యొక్క వైఖరి మార్చుకోవాలన్నారు, పత్తిపాక కు వెళ్లే రోడ్డును త్వరత గదిలోనే పూర్తి చేయండి అధికారులు సమన్వయంతో పని చేయండి ఒకరి ఇద్దరి కోసం ప్రజలను వారి ప్రయాణాన్ని ఇబ్బందులకు గురిచెయ్యడం సరికాదు ,ఇంట్లో కూర్చోని ఆధికారలు పని చేయవద్దు, అలానే చేస్తామంటే మాత్రం వారిని, పర్మినెంట్ గా ఇంట్లోనే కూర్చునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు పట్టణంలో కరెంటు సమస్య పట్ల ట్రాన్స్ కో ఆధికారులు నిర్లక్ష్యం తీరు పై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం. నిర్లక్ష్యం విడకపోతే ఊరుకోనుప్రతి పేదవాడకి ఇందిరమ్మ ఇల్లు ఇస్తా ఇది పేదల ప్రభుత్వంప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానియోజకవర్గంలో 3500 ఇల్లు వస్తాయి అర్హులైన ప్రతి నిరుపేద వాడికి ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చే బాధ్యత నాది, ఆర్ధరాత్రి కూడ కరెంటు విషయంలో నాకు ఫోన్ లు వస్తున్నాయి, కరెంటు అధికారులు ఆదమరిస్తే మాత్రం వారి పైన వేటు తప్పదు ఫోన్లకు స్పందించని కిందిస్థాయి అధికారులను తక్షణమే సస్పెండ్ చేయండి, కరెంట్ అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చిన బద్నాం చేసిన సహించనని హెచ్చరించారు ఆధికారులు ఎవరు కూడ ప్రభుత్వాన్ని బద్నాం చేయవద్దు, అధికారులకు ప్రాధాన్యత గౌరవిస్తున్నామని దానిని చనువుగా తీసుకొని విధులకు రాకుండా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయి, కచ్చితంగా వారి పైన సస్పెన్షన్ వేటువేసి తీరుతానన్నారు, అధికారులు ఏమైతుందో లే అని ఆలోచిస్తే మాత్రం వారిని విధుల నుండి బహిష్కరించడం తథ్యం అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో, కౌన్సిలర్లు చైర్మన్ ,వైస్ చైర్మన్ ,ఫ్లోర్ లీడర్లు, మున్సిపల్ అధికారులు ఇలాగే కరెంట్ అధికారులు మిషన్ భగీరథ అధికారులు రెవెన్యూ అధికారులు కో ఆప్షన్ మేంబర్లు తదితరులు పాల్గొన్నారు...

# బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శిగా ముంజాల రాజేందర్ గౌడ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 1హైద్రాబాద్ భాగ్ లింగంపల్లి కేంద్ర కార్యాలయంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ మంగళవారం రోజున ముంజాల రాజేందర్ గౌడ్ కి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది, అ బాధ్యత తో పాటుగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల ఇంచార్జ్ గా బాధ్యత ఇవ్వడం జరిగింది..ఈ సమావేశం లో బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి ఉద్యమ కారుడిగా తెలంగాణ జేఏసీ లో పనిచేసిన యువకుడు ఉ ఉత్సాహవంతుడు "ముంజల రాజేందర్ గౌడ్ కి రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించి బీసీల అభ్యున్నతి మరియు బీసీల రాజ్యాధికారానికై నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు.. ఈ సమావేశంలో రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ దాసు సురేష్ అన్నగారి నాయకత్వం లో బీసీల రాజ్యం కోసంపనిచేయడం మాలాంటి యువకులకు ఉత్సహవంతమైన విషయం అని అన్నారు.. నా బహుజన జాతులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుక కు నెట్టేయా బడ్డారని... నా బహుజన జాతుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని,.. చట్ట సభలాల్లో రాజకీయ రాజకీయ రిజర్వేషన్లు,.. మీ మెంతో...మాకు అంత వాటా.. అనే నేనందం తో ముందుకు పోతామణి,మా లాంటి బీసీ యువకులు రెడ్ల,వెలమల కింద పనిచేయడం మానేసి బీసీల రాజ్యం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దాసు సురేష్ అన్న నాయకత్వంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రామ,మండల,డివిజన్ మరియు జిల్లాల వారీగా కమిటీలు వేస్తూ రానున్న రోజులలో ప్రతి నియోజకవర్గంలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వరంగల్ లో భారీ బహిరగసభ ఏర్పాటు చేసి బీసీల రాజ్యాధికారం సాధించడమే మా లక్ష్యం అన్నారు.నన్ను ప్రోత్సహించిన బీసీ ఉద్యమ నాయకుడు ఊరుగొండ శివ, మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్, మోకు దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, వరంగల్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోప గాని వెంకట్ గౌడ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వల్లే శ్రీనివాస్ యాదవ్,తెలంగాణ ఉద్యమ కారుడు,తెలంగాణ కొమురన్న,జ్యోతి రావు పూలె రాష్ట్ర అధ్యక్షులు కేడలా ప్రసాద్, ఎల్ ఇండియా ఓబీసీ జాక్ జాతీయ అధ్యక్షులు సాయిని నరేందర్, రజక రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే,గౌడ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న. గౌడ జేఏసీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ సమ్మెట వెంకన్న, బీసీ నాయకులు మారబోయినా వీరన్న, మోకు దెబ్బమహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగే భద్ర సేన గౌడ్, లింగాల వీరబాద్రం గౌడ్,మద్యల శ్రీనివాస్ గౌడ్, గాడిపెల్లి శేఖర్ గౌడ్ నర్సంపేట జేఏసీ కన్వీనర్ కెల్లపు విష్ణు మూర్తి ఓయూ జేఏసీ కన్వీనర్ కోరే కుమారస్వామి, సామాజిక మేధావి లొంకా అశోక్, కురుమ సంఘం జిల్లా నాయకులు కుండే ప్రభాకర్,ఖమ్మం బహుజన సభ రాష్ట్ర నాయకులు పడుకంటి రాంబాబు నన్ను ఎంతో ప్రోత్సహించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న కోమటిరెడ్డి లక్ష్మీ-రాజగోపాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు

జన సముద్రం జిల్లా ప్రతినిధి:చౌటుప్పల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ట్రినిటి విద్యాసంస్థ వారు ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులులి గారు

గౌరీదేవి అనుగ్రహంతో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి తెలిపారు

ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో ఆమె చిన్నారులతో బతుకమ్మను ఆడి సందడి చేశారు. ట్రినిటీ స్కూల్ ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలుపుతూ తెలంగాణలో పువ్వులను పూజించే సంస్కృతి గణనీయమైందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, ఉబ్బు వెంకటయ్య, బాలు మహేందర్, కౌన్సిలర్స్ కొరగొని లింగస్వామి, బండమీది మల్లేష్, అంతటి విజయలక్ష్మి బాలరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, బొడిగె అరుణ బాలకృష్ణ, సంధగల్ల విజయ సతీష్, ఉబ్బు వరమ్మ,కామిశెట్టి శైలజ భాస్కర్, మరియు సంధ్య రెడ్డి, మోగుదాల రమేష్, స్కూల్ కరస్పాండెంట్ కృష్ణారావు, ప్రిన్సిపల్ శ్రీమతి ఉజ్జిని మంజుల తదితరు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించిన ఎమ్మెల్యే మురళి నాయక్ దంపతులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 1 మహబూబాబాద్ పట్టణ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన కాంగ్రెస్ సైనికులు, ఆత్మీయ సోదరుడు నేను అన్నా లగ భావించే సీనియర్ న్యాయవాది టి పి సి సి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ గుండెపోటుతో చికిత్స పొందుతూ నీ హాస్పిటల్ లో మరణించినారు, వారి యొక్క పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ వారి సతీమణి డాక్టర్ ఉమా మురళి నాయక్ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. టిపిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ మా మధ్యన లేరు అనే విషయం జీర్ణించుకోలేనిది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అనంతరం గత ఎమ్మెల్యే ఎన్నికల్లో నా కోసం అహంకృషిలా పనిచేసి నా గెలుపు కోసం నిత్యం పనిచేస్తూ వారు చూపిన ధైర్యాన్ని నాకోసం వారు కష్టపడిన విధానం వారు లేరు అనే వార్త నన్ను దుఃఖానికి గురి చేస్తుందని నా ఇంట్లో సొంత అన్నలాగా ఉదయ్ అన్న గారితో ఉన్న క్షణాలను గుర్తు చేసుకుంటూ వారితో ఉన్నటువంటి క్షణాలు మరువలేనివి మరువ బోనివి, ఆ ఇంటికి పెద్ద కొడుకుల వారిని నిత్యం కాపాడుకుంటానని వారికి అన్నివేళలా అండదండగా నిలుస్తానని కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని నింపారు ఈ యొక్క మహబూబాబాద్ నియోజకవర్గం ఒక గొప్ప నాయకుడిని ఒక గొప్ప మానత వాదిని మనసున్న మంచి మనిషిని కోల్పోయిందని చింతించారు. కార్యక్రమంలో జిల్లా నాయకత్వం రాష్ట్ర నాయకత్వం మండలాల నాయకులు వివిధ విభాగాల నాయకులు ఇతర పార్టీల నాయకులు వచ్చారు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు




# ఇన్సూరెన్స్ చెక్కులు అందజేత

జన సముద్రం భీమారం: మండల కేంద్రము లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా – భీమారం శాఖలో ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకంలో నాలుగు వందల ముప్పై ఆరు రూపాయలతో ఇన్సూరెన్స్ లో పేరు నమోదు చేసుకున్న మాటేటి తిరుపతి గ్రామం:భీమారం, గుండెపోటు తో మరణించగా నామిని గా ఉన్నటువంటి అతని భార్య మాటేటి లావణ్య గారికి రెండు లక్షలు, దుర్గం తిరుపతమ్మ గ్రామం : ఆరెపల్లి , ప్రమాదవశాత్తూ మరణించగా నామిని గా ఉన్నటువంటి ఆమె భర్త దుర్గం తిరుపతి గారికి రెండు లక్షల రూపాయల చెక్ లను ఎస్ బి ఐ – భీమారం శాఖ కార్యనిర్వహణధీకారి జి. సుబ్బా రెడ్డి , ఉప కార్యనిర్వహణ అధికారి పి. విజయ్ కుమార్, క్షేత్ర పర్యవేక్షణ అధికారి ఎమ్.అజెయ్ లతో కలిసి అందజేసారు, ఈ కార్యక్రమంలో మేనెజర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా ఇన్సూరెన్స్ లు తప్పకుండా చేసుకోవాలనీ, అపత్కాలంలో వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా తోడుగా ఉపయోగపడుతుందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కె.రవికుమార్, పి ఎస్ వై తెజస్వి, ఖాతాదారులు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 02,అక్టోబర్,2024

# గర్భం దాల్చినప్పటి నుంచి పిల్లల ఎదుగుదల వరకు ఎంసిహెచ్ ద్వారా సంపూర్ణ వైద్య సేవలు..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 1
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం రోజు జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల పై పత్రిక సమావేశం నిర్వహించారు.





ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సెప్టెంబర్ నెలలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం 203 ప్రసవాలు నిర్వహించామని, అంతే కాకుండా ఆర్థోపెడిక్ సంబంధించి 39 మేజర్ సర్జరీలు జరిగాయని అన్నారు. గత ఆరు నెలల కాలంలో సుమారు 130 ప్రసవాలు జరిగేవని, ఆగస్టు నెల 198 ప్రసవాలు జరగగా , సెప్టెంబర్ మాసంలో 203 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషిచేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ప్రతి పి.హెచ్.సి. పరిధిలోని గర్భిణీలను ట్రాక్ చేస్తూ వారికి ఆశా, ఏఎన్ఎం లను ఆటా చేసి 102 వాహనాలు సన్నద్ధం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచుతున్నామని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన టిఫా స్కానింగ్, ఇతర పరీక్షలు చేస్తున్నామని అన్నారు. ఓపి అధికంగా వస్తున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు.

గైనికల్ సేవలే కాకుండా మిగిలిన విభాగాలను సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్థోపెడిక్ లో తీసుకున్న చర్యల కారణంగా సెప్టెంబర్ నెలలో 39 మేజర్ సర్జరీలు జరిగాయని అన్నారు. డెంటల్ సర్జరీలు జరుగుతున్నాయని చెప్పారు

త్వరలో కంటి ఆపరేషన్స్ నిర్వహించ గలమని తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో నూతనంగా 8 మంది వైద్యులు జాయిన్ కావడం జరిగిందని, ప్రతి విభాగంలో అవసరమైన మేర వైద్యులు అందుబాటులో ఉన్నారని అన్నారు.ప్రైవేటు ఆసుపత్రి లో జరిగిన డెలివరీ లకు కూడా ఫొటొథెరపి యూనిట్ ద్వారా చికిత్స చేస్తున్నామని ,ఇది మన పని తీరుకు నిదర్శనం అని అన్నారు.ప్రభుత్వ హాస్పిటల్ లో ఏమైనా ప్రాబ్లం ఉంటే సూపరింటెండెంట్ నీ సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు .ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే ఆర్థిక స్థోమత ఉన్న పేషంట్స్ పెయింగ్ రూమ్స్ , ఎసి రూమ్స్ తీసుకోవచ్చని తెలిపారు. జిల్లా హాస్పిటల్ లో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ద్వారా పుట్టిన పిల్లల్లో ఏదైనా లోపాలు ఉంటే వాటి చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రైవేటు లో 3000 రూపాయల విలువ గల టిఫ్ఫా స్కాన్ సేవలు అందిస్తున్నామని చెప్పారు.

పైనతెలిపినసౌకర్యాలను అందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ , ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్,ఆసుపత్రి వైద్యులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ చికిత్స@ 1,50,000.

**- ఏజన్సీలో రాజ్యమేలుతున్న ప్రైవేట్ వైద్యులు**
**- సొంత ఆసుపత్రులకే ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వ వైద్యులు**



జనసముద్రం న్యూస్, అక్టోబర్ 01 (భద్రాచలం) : ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ సమీపంలో గల ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో తెలిసిన వ్యక్తి వైద్యం పొందుతుంటే పరామర్శించేందుకు ఓ వ్యక్తి వెళ్ళగా... అక్కడ మరో తెలిసిన వ్యక్తి తారసపడ్డాడు. ఎవరికి బాగాలేదని విచారించగా నా భార్యకు డెంగ్యూ జ్వరం వచ్చింది... ఈ ఆసుపత్రిలో చేర్పించానని చెప్పాడు. గతంలో నాకు డెంగ్యూ రాగా ఇదే ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నానని, నయమైందని... సుమారు లక్షా యాభైవేల రూపాయల వరకు ఖర్చునట్లు తెలిపారు. ఇప్పుడు మళ్ళీ నా భార్యకు సైతం డెంగ్యూ వచ్చిందని సెలవిచ్చాడు. ఒక ఏడాది ఒక పేద కుటుంబంలో ఇరువురు వ్యక్తులకు డెంగ్యూ జ్వరం రావడం వలన సుమారు మూడు లక్షల రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. డెంగ్యూ జ్వరం వచ్చి పరిస్థితి విషమించడంలో పేద ప్రజలు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అవకాశంగా సదరు ప్రైవేట్ వైద్యులు పరీక్షలు, మందులు, వైద్య చికిత్స పేరుతో పేదలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారు. కార్పోరేట్ సంస్థలు ప్రతి వస్తువుని దేశాలు దాటి, రాష్ట్రాలు దాటి, పట్టణాలు, పల్లెలకు సైతం చేరవేస్తున్నాయి. కానీ ప్రభుత్వ వైద్యం మాత్రం పల్లెలకు చేరడం లేదు. సుదూర ప్రాంతాల నుంచి సైతం పేద ప్రజలు ప్రాణాల మీద భయంతో మెరుగైన వైద్యం కోసం పట్టణాలకు వచ్చి ప్రైవేట్ కోరల్లో చిక్కుకుంటున్నారు. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించిన తరువాతనే డెంగ్యూ నిర్ధారణ చేయాలని జిల్లా వైద్యాధికారి ఆదేశించినా, ఆ దిశగా భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలోని వైద్యులు చర్యలు తీసుకోకపోవడం విచారకరం. ఎక్కడికక్కడ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షల పేరుతో నిలుపుదోపిడీ చేస్తున్నారు. మరోపక్క భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత కొంతమేర ఉందన్న విషయం వాస్తవమే కానీ ఏరియా ఆసుపత్రిలో ప్రస్తుతం విధులు నిర్వహించే వైద్యులైనా సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా, అంతకరణ శుద్ధిదో సేవలందిస్తున్నారా అంటే లేదనే చెప్పాలి. ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కొందరు వైద్యులు ఓపి సమయంలోనే ఎవరికి సంబంధించిన రోగులను ఆయా విభాగాల వైద్యులు వారి వారి సొంత ఆసుపత్రులకు తరలిస్తూ ఆయా రోగులకు ఆపరేషన్లు, ఇతర మేజర్ చికిత్సలు అందిస్తున్నారు. ఇక్కడ చికిత్స చేయాలంటే పలు నిబంధనలుంటాయంటూ వారిని ప్రలోబాలకు గురి చేసి తమ సొంత అసుపత్రుల తరలిస్తున్నారు. ఇది అందరికీ తెలిసినా ఎవరూ దీనిని ప్రశ్నించే సాహసం చేయరు. మరోపక్క సదరు వైద్యులు బయట కార్పోరేట్ ఆసుపత్రులకు వెళితే ఇంకా ఎక్కువ ఖర్చవుతుంది. మన అసుపత్రి కాబట్టే తక్కువ ఖర్చులో మీ రోగం నయం చేశామని రోగికి బ్రెయిన్ వాష్ చేసి వారిని తమ ఆస్థాన పేషెంట్లుగా మార్చుకుంటున్నారు. ప్రైవేట్ వైద్యులు రోగికి కల్పిస్తున్న భరోసా... ప్రభుత్వ వైద్యులు ఎందుకు కల్పించలేక పోతున్నారనేది ప్రశ్నార్ధకం. మాకు పథకాల కంటే ఆరోగ్యం ముఖ్యమని ఉచిత ఆరోగ్యం, ఉచిత విద్య అందిస్తే చాలని పేద ప్రజలు ప్రభుత్వాలకి, పాలకులకు విన్నవించుకుంటున్నారు. కేవలం విద్య, వైద్యం కోసమే పేద ప్రజలు తరతరాలుగా అభివృద్ధి చెందాలని ప్రయత్నిస్తున్నా అది కలగానే మిగులుతుంది. అనారోగ్యం సోకినప్పుదల్లా ప్రాణ భయంతో లక్షల రూపాయలు అప్పులు తెచ్చి వైద్యం చేయించుకుని, తిరిగి ఆ అప్పులు చెల్లించేందుకే పేదల జీవితాలు మగ్గిపోతున్నాయి. ప్రభుత్వ వైద్యశాలలో లేని వసతులు సైతం ప్రైవేట్ ఆసుపత్రుల్లో కల్పిస్తూ ఆరోగ్యశ్రీ తదితర సౌకర్యాలను ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు యదేచ్ఛగా వినియోగించుకుంటున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఆయా వసతులను కల్పించి, వైద్యులు, సిబ్బందిని నియమిస్తే ప్రైవేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ రూపాన ప్రభుత్వ ధనాన్ని చెల్లించాల్సిన అవసరం ఉండదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇకనైనా ప్రభుత్వాలు, ఉన్నతాధికారులు ప్రభుత్వ వైద్యశాలల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, ఈ ప్రైవేట్ ఆసుపత్రుల కబంధ హస్తాల నుంచి అమాయక ఆదివాసీలు, పేద ప్రజలకు విముక్తి కల్పించాలని ఏజన్సీ ప్రాంత ప్రజలు, బాధిత రోగులు, వారి బంధువులు కోరుతున్నారు.

# చెన్నకేశవ కాలనీ ఐదో వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం





జనసముద్రంన్యూస్, అక్టోబర్ 1, పల్నాడు జిల్లా, మాచర్ల. మంగళవారం ఒకటో తారీఖున చెన్నకేశవ కాలనీలోని ఐదో వార్డు నందు పింఛన్ల దారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బూత్ ఇన్చార్జ్ నార్ల రాములు, ఆలేటి దాసు, జగన్నాథం, రమేష్, కడియం సారమ్మ, నజీరు, కోటి నాయక్, టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# 19వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 1, పల్నాడు జిల్లా, మాచర్ల. పట్టణంలోని 19వ వార్డు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో కలిసి 19వ వార్డు ఇంచార్జ్ 88 బూతు కన్వీనర్ భీమవరపు శ్రీనివాసరావు పింఛన్లు అందజేశారు.

# 10వ వార్డు 63వ బూత్ లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 1, పల్నాడు జిల్లా మాచర్ల. శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పదో వార్డు 63వ బూత్ నందు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఫించన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో 63వ బూత్ ఇంచార్జ్ ఎస్కే జానీ భాష, సచివాలయ సిబ్బంది మరియు యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర, పదో వార్డు మహిళా అధ్యక్షురాలు వేముల మంగమ్మ, అన్నబోయిన అమరలింగం, చల్లా హనుమంతు, దాచేపల్లి సైదులు, ప్రవీణ్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ నాగుల, మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# చిట్వేలు సబ్ రిజిస్టార్ గా మారుతి వరప్రసాద్




చిట్వేల్ అక్టోబర్ 1 తేదీ,జనసముద్రంన్యూస్, అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం బదిలీలో భాగంగా చిట్వేలు సబ్ రిజిస్టర్ గా మారుతి వరప్రసాద్ నియమితులయ్యారు ఈయన మైదుకూరు నుండి చిట్వేలికి బదిలీ కావడం జరిగింది నిజాయితీ అవినీతికి తావులేని విధంగా పనిచేస్తానని అన్నారు ఇక్కడ పనిచేస్తున్న సబ్ రిజిస్టర్ రాజంపేటకు బదిలీ కావడం జరిగింది


# శ్రీ రిషి ఈఎం యూపీ స్కూల్ నందు అంతర్జాతీయ కాఫీ దినోత్సవం



ఓబులవారిపల్లె జనసముద్రం న్యూస్, అక్టోబర్ 01. ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లె మండలం లోని శ్రీ రిషి ఈఎం యూపీ స్కూల్ ఓబులవారిపల్లె నందు అంతర్జాతీయ కాఫీ దినోత్సవాన్ని ఘనముగా నిర్వహించామని కరస్పాండెంట్ యువరాజా తెలియజేయడం జరిగినది. ఆయన మాట్లాడుతూ ఉషోదయం వేళ ఉత్సాహాన్ని నింపి సాయంత్రం వేళ నీరసాన్ని పారదోలేదే, మిత్రులకు ముచ్చటగా జతగా నిలిచేదే కాఫీ తొలి పరిచయాలకు వారధిగా మారేదే కాఫీ. సందర్భం ఏదైనా తన ఉనికి చాటుకునేదే కాఫీ. అంతర్జాతీయ కాఫీ దినోత్సవాన్ని నిర్వహించడం ఎంతో గొప్పగా ఉందని ఆయన తెలియజేయడం జరిగినది. హెచ్ఎం దామోదరవల్లి మాట్లాడుతూ మనదేశంలో అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి ఉందని ఆయన తెలియజేయడం జరిగినది. అరకు కాఫీ గోల్డ్ మెడల్ 2018 లో వచ్చినదని ఆయన తెలియజేశారు. తరువాత కాఫీ ఏ విధముగా తయారు చేసుకోవాలి కాఫీ తాగడం వలన ఉపయోగాలను విద్యార్థులకు క్లుప్తముగా వివరించడం జరిగినది. మనదేశంలో లభించే ముఖ్యమైన కాఫీ గురించి వాటి కంపెనీలు గురించి కూడా వివరించడం జరిగినది. ముఖ్యముగా ఎక్కువ మంది ప్రజలు నెస్కేఫ్, బ్రూ కాఫీ తాగుతారని ఆమె తెలియజేయడం జరిగినది. వేడిగా కాఫీ తాగుతుంటే ఆ మజానే వేరని వెంటనే ఎక్కడా లేని ఉషారు వస్తుందనిఅప్పటిదాకాఉన్ననీరసంమటుమాయమవుతుందని తెలియజేయడం జరిగినది. కాఫీని తగిన మోతాదులో తీసుకోవాలి అంటే రోజూ ఒకటి లేదా రెండు చిన్న కప్పులతో తాగితే గుండె జబ్బులు, స్ట్రోక్స్ డయాలసిస్ ముప్పు తగ్గుతుందని కొన్ని అధ్యాయాల్లో తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

# ఎండు తెగులు సోకిన పత్తి మొక్క





దొనకొండ అక్టోబర్ 01 జనసముద్రం న్యూస్, మండలంలోని వెంకటాపురం, ఇండ్ల చెరువు గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి పత్తి, మిరప, మరియు పొగాకు పంటలను పరిశీలించారు. పత్తిలో ఎండు తెగులును గమనించారు. నివారణ కోసం కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటర్ నీటికి ఐదు గ్రాములు లేదా రెండు మిల్ మందు మూడు గ్రాముల ని కలిపి మొక్క మొదల్లు బాగా తడిసేటట్టు పోసుకుంటే మంచి ఫలితం ఉంటుందని తెలిపారు. తెగులు సోకిన మొక్కకు నాలుగు వైపుల ఉన్న మొక్కలకు కూడా పోసినట్లయితే ప్రక్క మొక్కలకు వ్యాప్తి చెదదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు విన్ని బాబు ఇరు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా పనిచేయండి: ఎంపీపీ ఉషారాణి మురళి




దొనకొండ అక్టోబర్ 1 జనసముద్రం న్యూస్, మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు బోరి గొర్ల ఉషారాణి మురళి ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశమునకు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఎం శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్తు అధ్యక్షురాలు మాట్లాడుతూ అధికారులు బాధ్యతాయుతముగా పనిచేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే అభివృద్ధి పథకాలను అందరికీ అందేలా చూడాలని తెలిపారు.

ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయంతో పని చేసుకోవాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని మాట్లాడుతూ మండలంలో 63 అంగన్వాడి కేంద్రం ఉన్నాయని అంగన్వాడి కేంద్రం ద్వారా ప్రభుత్వం ఇచ్చే విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని చిన్నపిల్లలకు, గర్భిలకు, బాలింతలకు అందిస్తున్నామని తెలిపారు. విద్యుత్ శాఖ ఏ ఈ ఎస్ కే నాగూర్ మాట్లాడుతూ గతంలో మండలం మొత్తానికి ఒకే సబ్ స్టేషన్ ఉండదని దాని ద్వారా విద్యుత్తు అప్ అండ్ డౌన్ వచ్చేదని ఇప్పుడు మండలంలో ఐదు సబ్ స్టేషన్లు ప్రభుత్వం వారు ఏర్పాటుచేశారని తెలిపారు.

మండలంలో వ్యవసాయం సంబంధించి 5135 విద్యుత్ సర్వీసులు, గృహాలకు మరియు వాణిజ్య సంబంధించి 10898 సర్వీసులు ఉన్నాయని తెలిపారు. ఆర్ బి ఎస్ ఎస్ స్కీమ్ గురించి మరియు సోలార్ విద్యుత్ గురించి వివరించారు. పంచాయతీరాజ్ ఏ ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలానికి ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ గ్రాంట్ కింద సైడ్ కాలవలు, సీసీ రోడ్లకు మూడు కోట్లు మంజూరే అని త్వరలో పని మొదలు పెడతామని తెలిపారు. ఏపీవో దేవయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అన్ని పంచాయతీలలో గ్రామసభలు జరిపిస్తామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ, ఏ పి ఎం జి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి ఎం సాంబశివరావు, హౌసింగ్ ఏఈ రామ్మోహన్ రావు, సిడిపిఓ సిహెచ్ భారతి అన్ని శాఖల అధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ కాలనీలో ఆ 18 స్థలాలపై దర్యాప్తు చేయండి.

### తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన సమాచార హక్కు సంఘం జిల్లా కన్వీనర్ బత్తిన రామకృష్ణ.

గోకవరం. జనసముద్రం న్యూస్ అక్టోబర్ 01 తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలోని మండల కేంద్రంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ కాలనీ సర్వేనెంబర్ 30, 31 లో 2008లో 18 మంది జర్నలిస్టు లకు ఇండ్ల స్థలాలు కేటాయించారని గృహ నిర్మాణానికి అను కూలంగా లేకపోవడంతో ఆ జర్నలిస్టులు వేరే చోటకి వెళ్లడం జరిగింది. ఆక్రమణ గురవుతుందని తక్షణం దీనిపై దర్యాప్తు జరపాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమాచార హక్కు సంఘం కన్వీనర్ బత్తిన రామకృష్ణ గోకవరం తాసిల్దార్ కోరారు. సోమవారం ప్రజల అర్జీల పరిష్కార వేదికలో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ కి వినతి పత్రం



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటన మాట్లాడుతూ
ఈ భూమిని 208 లో సుమారు 18 మంది జర్నలిస్టులకు రెండు సెంట్లు ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం ఆ భూమి నుండి 15 మంది జర్నలిస్టులు నివాస యోగ్యం గా లేదంటూ వేరేచోట భూమి తీసుకోవడం ఈ భూమిని స్థానిక రెవిన్యూ అధికారులకు అప్పగించడం జరిగిందని,గత కొంతకాలంగా ఈ భూమి కొంతమంది వ్యక్తుల ఆక్రమించి అమ్మకాలు చేశారు అని దీనిపై సమగ్ర విచారణ జరిపించి రెవెన్యూ వారి స్వాధీన పరుచుకుని ప్రజా అవసరాలు ఉపయోగించాలని కోరానని అన్నారు.ఇలాంటి అక్రమాలు మాత్రం చూసి చూడనట్లు వదిలేయడం సరైన విధానం కాదని తూర్పుగోదావరి జిల్లా సమాచారం హక్కు సంఘం కన్వీనర్ గా ఈరోజు గోకవరం తాసిల్దార్ వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆయన అన్నారు.

## ఖైదీలకు వాటర్ బాటిల్స్ వితరణ చేసిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు

### -సమాజ సేవలో నిరంతరం ముందుంటాం : సమితి సభ్యులు

కడప జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 1
కడప: అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూక్ షుబ్లీ సూచనల మేరకు కడప కేంద్ర కారాగారంలో ఖైదీలుగా ఉన్న వారికి సౌకర్యార్థం కేంద్ర కారాగార అధికారులు సమితి అధ్యక్షులను సంప్రదించగా మానవతా ధృకృథ్యంతో కడప కేంద్ర కారాగారంలోని ఖైదీలకు సౌకర్యంగా వాటర్ బాటిల్స్ ను సమితి సభ్యుల ఆధ్వర్యంలో కారాగార అధికారి రామకృష్ణకు అందించారు. నాడు వైసీపీ రాక్షస పాలనలో మోసపోయిన ఓ మైనారిటీ కుటుంబాన్ని సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూక్ షుబ్లీ ఓదార్చి, ధైర్యం చెప్పడానికి కడప జిల్లా వస్తున్నప్పుడు అన్యాయంగా అడ్డగించి, తప్పుడు



కేసులు బనాయించి కడప కేంద్ర కారాగారంలో వేయడం జరిగిన ఘటన అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో సమితి అధ్యక్షులు షుబ్లీ కారాగారంలో ఖైదీలు పడుతున్న అవస్థలు, కష్టాలు కళ్ళారా చూసి ఖైదీలకు సాంధ్యరభానుసారంగా రంజాన్ నెల సందర్భంగా పండ్లు, ఫలహారాలు, అలాగే ఖైదీలకు మానసికంగా, అధ్యాత్మికంగా ధైర్యంగా ఉండేందుకు ధార్మిక గురువులతో ఉపన్యాస కార్యక్రమలను చేపట్టడం, ఖైదీలు చెల్లించాల్సిన జరిమానలాను సైతం సమితి తరపున చెల్లించడం జరుతోందని సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర కారాగార అధికారులు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సేవలు అభినందనీయమని, మొన్న విజయవాడలో వరదల సమయంలో సమితి సేవలు అమూల్యమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కడప కేంద్ర కారాగార అధికారి రామకృష్ణతో పాటు సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇఫ్తేకార్ జమాల్, రుబీనా, అన్వర్, సిద్దిఖ్, ఇర్షాద్, బాబ్జీ, నిజాం పాల్గొన్నారు.

## పామాయిల్ రైతుల గోస తీర్చిన మంత్రి తుమ్మల. హార్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవ రావు

జనసముద్రం న్యూస్ అశ్వారావుపేట :
యావత్తు తెలంగాలోనే పామ్ ఆయిల్ రైతుల గోష తీర్చినా తుమ్మల కు తెలంగాణ రైతులు ముఖ్యంగా అశ్వారావుపేట నియోజక వర్గ రైతులు ఋణపడి ఉంటాము అని పలువురు నగరం లో అనుకోవడం విశేషం.ఈశుభసందర్భంలోపేటకాంగ్రెస్ నాయకుల లో నూతన ఉత్సాహం నింపినట్లు పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమాధార్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగలపు చెన్నకేశవ రావుమాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, అల్లపాటి. రామచంద్ర ప్రసాద్ అశ్వారావుపేట పామ్ ఆయిల్ రైతు,పలుమార్లు కేంద్ర వ్యవసాయ శాఖ



మంత్రి శోభకరం డ్ లేజ్ కలిసి తెలంగాణ పామ్ ఆయిల్ రైతుల పరిస్థితి వివరించి, మద్దతు ధర తీసుకురావడంలో మంత్రి తుమ్మల, కాంగ్రెస్ పార్టీ పాత్ర ముఖ్యం అని రైతులు వారి జీవితాంతం మాంత్రి కీ రుణ పడి ఉంటారు అని, గతంలో టర్న్ వచ్చి 12100 రూపాయలు ఉండగా మంత్రి చలవ వలన 17000 రూపాయలు పెరగడం తో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేట కాంగ్రెస్ నాయకులు మొగలపు చెన్నకేశవరావు జేష్ట్యా చౌదరి , రైతులు హార్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్య క్రమంలోజల్లిపల్లి. దేవరాజు, దాసరి. నాగేంద్రరావు, కాసాని. పద్మ శేఖర్, సత్య వరపు బలగంగాధరావు, ముళ్లగిరి.కృష్ణ, పాలవలస. జీవనరావు, పాల్గొన్నారు.

## గాదరుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### మానుకోట శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్ సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ భూక్యా ఉమ మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1
మహబూబాబాద్ పట్టణ పరిధిలో స్థానిక గాదరుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో జరిగిన బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని ప్రసంగించారు ప్రకృతిలో లభించే పువ్వులను పూజించే గొప్ప సంస్కృతిమనతెలంగాణలోమాత్రమేజరుపుకుంటారని ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు జరుపుకుంటారని ఇలాంటి సంస్కృతి ప్రపంచంలో ఎక్కడా లేదని ఇది ఒక తెలంగాణ ఆడపడుచులకు మాత్రమే ఉంటుందని 9 రోజులు గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజిస్తారని అన్నారు



ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రీనా గోపికృష్ణ రజిత మాధవ్ మరియు కమ్మగాని కృష్ణమూర్తి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## చెరువులు, కాలువల పరిధిలోని భూముల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేనని.

కొడంగల్ మండల్ అక్టోబర్ 01
జనసముద్రం న్యూస్.
మైనార్టీ నాయకులు ఎస్.ఎం.గౌసన్, ఆసిఫ్ ఖాన్, సయ్యద్ హమీద్ అలీ, మొహమ్మద్ సిరాజుద్దీన్ అన్నారు. చెరువులు, నాలాలు కబ్జాలు చేయడం వల్ల వర్షపు నీరు ఎటు వెళ్లాలో అర్థం కావటం లేదని, అర్ధగంటవర్షంపడితేనేహైదరాబాద్మునిగిపోతుంద న్నారు.పేద,మధ్య తరగతి ప్రజలకు ప్రత్యామ్నాయం చూయిస్తే బాగుంటుంది. సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా ను ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందుతుంటే ఎంఐఎం,బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అడ్డగోలుగా విమర్శలు చేయడం సరైంది కాదు. ఆనాటి కేసీఆర్? ప్రభుత్వం హైదరాబాద్ వరదల నివారణకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయింది. కానీ,ప్రజాప్రభుత్వంకొలువుదీరినవెంటనే
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగర ప్రజలు మరోసారి ఇలాంటి ప్రకృతి ఆగ్రహనికి గురి కావొద్దని, కబ్జాదారులు చెరబట్టిన మూసీ నదినీ, చెరువులను, కుంటలను, కాలువలను వాళ్ల కబ్జా కోరల నుంచి విడిపించడమే హైడ్రా అనే మహా భూ-యజ్ఞం ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు.



ఈ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. ముందు రాజకీయ కక్షతో ప్లాన్ చేస్తున్నారనుకున్నాం. కానీ హైడ్రా పనితీరు చూస్తుంటే పక్షపాతం కనిపించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి ప్రజల మద్దతు ఉంది. ఆక్రమణకు గురైన భూమిని తీసుకుని దాన్ని డెవలెప్ చేసే విధంగా చేస్తే ఇంకా బాగుంటుంది. హైడ్రానుజిల్లాలకువిస్తరిస్తేబాగుంటుం ది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని ఎమ్మెల్యేలు, మంత్రులు అభివర్ణిస్తున్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గకుండా పార్టీలకు అతీతంగా ఆక్రమణదారులపై చర్యలుంటాయని ఇటీవలే సీఎం స్పష్టం చేయడం జరిగిందన్నారు.


## లక్కీరెడ్డిపల్లిమండలం లో ఎన్టీఆర్ సామజిక పెన్షన్స్ 98%పూర్తి





లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజక వర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1
మండలంలోని ప్రతి పల్లెలో ఉదయం 5 గంటల నుండి సచివాలయం సిబ్బంది సహాయం తో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అందరూ కలసి సామజిక పంచడం అభినందనీయం అని ప్రజలు అభిప్రాయపడుతన్నారు

## ఆర్థిక సాక్షరత అవగాహన కార్యక్రమం





లక్కిరెడ్డి పల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1
మండలంలోని మద్ది రేవుల గ్రామం, నెహ్రూ నగర్ లో ఆర్థిక సాక్షరతా అవగాహన కార్యక్రమం పి ప్రవీణ్ కుమార్ మనీ వైస్ అనే స్వచ్ఛంద సంస్థ నుంచి ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించారు ప్రతి బ్యాంకులో అకౌంట్ ఎలా ఓపెన్ చేయాలి, బ్యాంకు నుండి రుణాలు ఎలా పొందాలి, డబ్బులు ఎలా జమ చేయాలి, నామిని సదుపాయం, ఇన్సూరెన్స్, లావాదేవీలు, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఆధార్ ద్వారా డబ్బులు, భీమ్ యాప్, ఫోన్ ద్వారా డబ్బులు పంపుట మొదలగు వాటి గురించి పూర్తి సమాచారాన్ని ప్రజలకు వివరించాడు అలాగే ఎవరైనా కొత్తగా అకౌంట్ ఓపెన్ చేసుకునే వాళ్ళు ఉంటే మీ ఇంటి వద్దకే వచ్చి చేయిస్తాను తెలియజేశాడు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అన్నమయ్య జిల్లాకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ఉత్తమ అవార్డు

### అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి.

రాయచోటి జనసముద్రం దినపత్రిక అక్టోబర్ ,1
స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ఉత్తమ పనితీరుతో మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను స్వచ్ఛతాహి సేవ - 2024 గ్రామీణ విభాగంలో, సఫాయి మిత్ర సురక్ష కాంపోనెంట్ లో అన్నమయ్య జిల్లా ఉత్తమ అవార్డు పొందిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటన తెలిపారు.
ఈ అవార్డును అన్నమయ్య జిల్లా తరఫున జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి, అక్టోబర్ రెండవ తారీఖున మచిలీపట్నంలో జరగబోయే కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు చేతులమీదుగా జిల్లా కలెక్టర్ తరపున అందుకుంటారని ఆయన తెలిపారు.
ఉత్తమ సేవలు అందించిన జిల్లా సంయుక్త కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, సిపిఓ, మున్సిపల్ కమిషనర్లు,



ఎంపీడీవోలు, ఈవోపీఆర్ అండ్ ఆర్ డి, పంచాయతీ సెక్రటరీలు, సఫాయి మిత్రాలు, ఆరోగ్యశాఖ సిబ్బందికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## తూర్పు గోదావరి జిల్లా రేషన్ డీలర్స్ అధ్యక్షునిగా తిరుమలాయపాలెం డీలర్ రాజు





గోకవరం. జనసముద్రం న్యూస్ అక్టోబర్. 1
తూర్పు గోదావరి జిల్లా రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బుంగా రాజు ఎన్నిక కాబడినారు. జిల్లా కేంద్రమైన రాజమండ్రి లో ఆర్ కె రీసెడెన్సీ ఫంక్షన్ హాలులో రేషన్ డీలర్స్ యూనియన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ గా గోకవరం మండలం తిరుమాలయాపాలెం గ్రామానికి చెందినడీలర్‌బుంగారాజునిడీలర్స్‌యూనియన్‌ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరిగింది.
జిల్లాలో అన్ని మండలాల డీలర్స్ ప్రెసిడెంట్, సెక్రటరీలు మరియు డీలర్స్ అందరూ ఏకగ్రీవంగా రాజులు అధ్యక్షుడిగా నియమించారు. ఇదివరకు రాజు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో డీలర్స్ వైస్ ప్రెసిడెంట్ గా జిల్లా విభజన తరువాత జిల్లా డీలర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేశారు..
జిల్లాలో రేషన్ డీలర్స్ సమస్యలు అధికారులు దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కారము చేస్తూ డీలర్స్ మన్ననలు పొందారు. జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల గోకవరం రేషన్ డీలర్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## గంగారం జీపీఎస్ మోడల్ స్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ,జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండల కేంద్రము రేపల్లేవాడ మోడల్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. మంగళవారం సాయంత్రం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి సాంప్రదాయ దుస్తులు ధరించి తంగేడు చామంతి బంతి గునుగు పూలతో సహా రకరకాల పూలతో బతుకమ్మలను అలరించి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముడిగ రాంచందర్ ఉపాధ్యాయులు జెజ్జరి వెంకటేశ్వర్లు చుంచు రమాదేవి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## గీతాంజలి హై స్కూల్ లో బతుకమ్మ వేడుకలు

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1

మానుకోట పట్టణ పరిధిలో నంది నగర్ లో గల గీతాంజలి హై స్కూల్ తెలంగాణ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వానికి చిహ్నమైన బతుకమ్మ పండుగను ఉత్సాహభరితంగా మరియు రంగులతో గీతాంజలి హైస్కూల్లో సంబరాలు జరుపుకున్నారు పాఠశాల డైరెక్టర్ కె రామకృష్ణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ

సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ సంగీతం మరియు నృత్య ప్రదర్శనల అందమైన పూల ఏర్పాట్లు మరియుఅలంకరణలుతెలంగాణసంస్కృతీసంప్రదాయాలను పెంపొందించడం, పరిరక్షించడం సమాజ బంధం మరియు సామాజిక సామరస్యాన్ని పెంపొందించడానికి రాష్ట్రగొప్పవారసత్వాన్నిప్రదర్శించడానికిఉపయోగపడుతుందని వివరించారు




అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం ఎన్ ఎం రావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అక్క పెల్లి గూడా పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అక్క పెల్లి కూడా పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం సాయంత్రం జన్నారం పట్టణంలోని అక్క పెల్లి గూడ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తంగేడు చామంతి,బంతి, గునుగు పూలతో సహా రకరకాల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. అక్క పెల్లి గూడ పాఠశాల హెచ్ఎం జాజాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులుపాల్గొన్నారు.

## ప్రముఖ విద్యావేత్త దరిపల్లి అనంతరాములు జ్ఞాపకార్థం అవార్డుల పురస్కారం







జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1
జాతిపిత మహాత్మా గాంధీ గారి జన్మదిన శుభాకాంక్షలు లతో అవార్డుల పురస్కారం.

స్వర్గీయ దరిపల్లి అనంతరాములు గారి జ్ఞాపకార్థం స్వర్గీయ కత్తి కాంతారావు కళాపరిషత్ వారు సమర్పించు శ్రీ దరిపల్లి నవీన్ కుమార్, దరిపల్లి ప్రవీణ్ కుమార్, దరిపల్లి కిరణ్ కుమార్ గారి సౌజన్యంతో అలలు లేని సముద్రం సాంఘిక నాటకం నకు ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత శ్రీ తిరునగరి శ్రీనివాస్
అతిథి శ్రీ రవి హెచ్ఎంటీవీ ఆలేరు , హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీ తిరునగరి శ్రీనివాస్ ప్రముఖ రచయిత మాట్లాడుతూ భక్త మార్కండేయ నాట్యమండలి స్థాపించిన నాటి నుండి ఎన్నో పౌరాణిక నాటికలు చేసినారని, తద్వారా ఎన్నో అవార్డులను ఈ సంస్థ ఆధ్వర్యంలో తీసుకున్నారని అన్నారు.

కృషి ఐటిఐ శ్రీ సాయి కృప కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అంతరించిపోతున్న సురభి , పౌరాణిక, సాంఘిక, నాటికలకు జాతీయ రంగస్థల నటులు అంతర్జాతీయ స్థాయి అవార్డు గ్రహీత టి రాము జీవం పోస్తున్నారని, మా తండ్రి ప్రముఖ విద్యావేత్త దరిపల్లి అనంతరములు గారి జ్ఞాపకార్థం నేడు మా కళాశాల ప్రాంగణంలో సాంఘిక నాటకం నిర్వహించినందుకు మాకు ఎంతగానో సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమమును జాతీయ రంగస్థల నటులు అంతర్జాతీయ స్థాయి అవార్డు గ్రహీత టి రాము గారు నిర్వహించుకొనుటకు మా కళాశాల ప్రాంగణ లో జరుగుటకు ఇలాంటి అంతరాయం లేకుండా నిర్వహించుకోవచ్చునని అన్నారు.

అలలు లేని సముద్రం సాంఘిక నాటకం పాత్రధారులకు స్వర్గీయ శ్రీ దరిపల్లి అనంత రాములు గారి జ్ఞాపకార్థం అవార్డుల ను ప్రధానం ముఖ్య అతిథులు తిరునగరి శ్రీనివాస్ గారు, రవి, మరియు దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారి చేతుల మీదుగా తెలంగాణ ముద్దుబిడ్డ శ్రీ రామ శర్మ గారికి సినీ రంగానికి వినలేని సేవ చేసిన పూజ్యులు కళా ప్రపూర్ణ శ్రీ కె విశ్వనాథ్ గారి అవార్డుని రంగస్థలం అందిస్తున్న నేటి రంగ స్థలానికి కుచేలుడు శ్రీకృష్ణ శ్రీరామ నారద పాత్రధారి శ్రీ రామ శర్మ గారికి శ్రీ విశ్వనాథ్ గారికి అవార్డుల పురస్కారం అందజేసినారు.

ఈ కార్యక్రమంలో తారాగణం కుందుర్తి వెంకటకృష్ణ, గురుమూర్తి, సుందరమ్మ, సురభి శేష కుమారి, సురభి ప్రియాంక, కత్తి సుందరమ్మ, త్రిమూర్తులు, గోవిందు, రాము, ఇంద్ర, శ్రీకాంత్ మొదలగువారు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి "దామోదర" ను సన్మానించిన 'బర్రె జహంగీర్'

## జిల్లా మెడికల్ కళాశాల అనుమతి కోసం ఎన్ఎంసి ని ఒప్పినిచెందుకు కృషి చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ





జనసముద్రం జిల్లా ప్రతినిధి:
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను బర్రె జహంగీర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. సోమవారం ఉదయం హైదరాబాద్ లోని మంత్రి దామోదర రాజనర్సింహ నివాసంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా మెడికల్ కళాశాల మంజూరైన ఎన్ఎంసి అనుమతులు రాకపోవడంతో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చోరవ తీసుకుని జిల్లా మెడికల్ కళాశాలకు ఎన్ఎంసి అనుమతులు ఇప్పించి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు మెడికల్ కళాశాల అందుబాటులోకి తీసుకువచ్చారని అందుకు జిల్లా ప్రజల తరపున మంత్రి దామోదర రాజనర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి అడుగులు వేస్తున్న ప్రభుత్వానికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

- ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి
- రెండు పడక గదులు పంపిణీ చేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ అక్టోబర్ 1

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, లతో కలిసి లికలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు.

ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి



వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు.

కొనుగోలుకేంద్రాలఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం




క్వింటాలుకురూ.500అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు.

ఈ సమావేశం లో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు నరసింహారావు, అలివేలు , ఏడిఎస్-ఎల్ఆర్ నరసింహ మూర్తి , జెడ్పిసిఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, వెంకటేశ్వర్లు, నరేష్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారికృష్ణవేణి,డీటీసీపీఓ తదితరులు పాల్గొన్నారు.

## ఘణంగా లిటిల్ బడ్స్ హై స్కూల్లో బతుకమ్మ సంబురాలు

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.01,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని లిటిల్ బడ్స్ హై స్కూలు లో దేవినవరాత్రులు మరియుబతుకమ్మ,దసరాపండుగలనుపురస్కరించుకని ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాలు విద్యార్థుల,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మి శ్రీనివాస్ హజరైనారు.

ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ మల్లగారి శ్రీనివాస్ మాట్లడుతూ కేవలం పుస్తకాలలో ఉన్న అంశాలను బోధించడమే విద్యా కాదు అని,మన సంస్కృతి,సాంప్రదాయాలను,ఇతివృత్తాలను వారికీ అర్థమయ్యేలావివరిస్తూ,పండుగలవిశిష్టలనుతెలియజేస్తూ పురాణ గాథలనుండి మనం మంచి,చెడులను



అర్థం చేసుకుని ప్రతి విద్యార్థిని తీర్చిదిద్దలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపల్ సుక్క కాశి విశ్వనాథ్,ఉపాధ్యాయులు ఎలుగల నరేందర్,రాము,మూర్తి,మధుమోహన్,బాలస్వామి,



మంజుల,శ్యామల,చంద్రకళ,వీణ,భాగ్యరేఖ,దీప,మవంత,సుప్రభ,పాఠశాలబృందం,తల్లితండ్రులుతదితరులు పాల్గోన్నారు

## విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుక

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి
హుజురాబాద్ మండలం సింగపురం గ్రామంలో విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో రెండవ సంవత్సరం ,మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరం లో చేరిన విద్యార్థులకు స్వాగతంచెప్పూఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా"కందుకూరి శంకర్ మాట్లాడుతూ సీనియర్స్ నుండి సూచనలు సలహాలు తీసుకుని, గవర్నమెంట్ జాబ్స్ మీద దృష్టి సారించాలి,మీ భవిష్యత్తు కు డిగ్రీ టర్నింగ్ పాయింట్,మంచి మార్కులు సాధించాలి,కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల పరిసరాల్లో డిగ్రీ కళాశాల ఉంటడం వలన లైబ్రరీని ఉపయోగించుకోవాలి, విద్యార్థులు ఉద్యోగల మీద దృష్టి సారించాలి అన్నారు.




ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ శనిగారపు రజిత,అధ్యాపకులు తాళ్లపెల్లి అజయ్,పోతిరెడ్డి హరీష్ ,చల్లురి సతీష్ ,గొబ్బెట తిరుపతి, గాజుల



శారదా, గట్టు కోమ ల , మహేష్ ,సదయ్య ,బాస్కర్ ,రచన, విద్యార్థులు పాల్గొన్నారు.

## బావి తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తుంది కాంగ్రెస్ పార్టీ

జనసముద్రం చిన్నంబావి /అక్టోబర్ 1
హరీష్ రావు మరియు కేటీఆర్ అబద్దాలతో శుద్ధపూస మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నా టిఆర్ఎస్ పార్టీ. 10 ఏళ్ల బిఆర్ఎస్ పరిపాలనలోవిధ్వంసం. ముసలి కన్నీరు నమ్ముకున్న బిఆర్ఎస్ పార్టీ?

మొన్నటిదాకా అధికారం అనుభవించినున బి ఆర్ ఎస్ పార్టీ. ఇప్పుడు బీసీ చైతన్య . తమిళనాడులో బిసి ఉద్యమం అధ్యయనం చేయడానికి సెకండ్ క్యాడర్ను పంపింది. ఓట్ల కోసం కొత్త డ్రామా?పదేళ్ల పాపాలను కడిగిస్తున్న కాంగ్రెస్ పార్టీ.కెసిఆర్ కుటుంబ సభ్యులు కబ్జాదారులతో చేతులు కలిపి 60 సంవత్సరాల ఆంధ్ర పాలన కంటే పది రెట్లు ప్రభుత్వ భూములను,చెరువులను,
కుంటలను? మాయం చేశారు. ఎఫ్ టి ఎల్ సామర్థ్యం తగ్గించి రంగురంగుల మొక్కలు ఏర్పాటు చేసి? ఈ రంగుల చాటున వందల ఎకరాల భూములను కొట్టేశారు? హైదరాబాదులో 80% మంది టిఆర్ఎస్ నేతలే కబ్జాదారులు?గతంలో మూసి ప్రక్షాళన చేయాలని చెప్పి ఇప్పుడు గగోలా?




టిఆర్ఎస్ మేనిఫెస్టో లోనే మూసి ప్రక్షాళన ఉంది? ఈ మధ్యనే సెంటర్ ఫర్ సైన్స్%ఖిఎంవరి%. ప్రచురించిన స్టేటస్ ఇండియన్ అర్బన్ బాడీస్ రిపోర్ట్ ప్రకారం గడిచిన 10 సంవత్సరాలలో హైదరాబాదులో 3,245 చెరువులు సికం భూములు.మాయమైపోయాయి?

ఇది కెసిఆర్ నియంత పాలనలో? ఇప్పుడు మూసి ప్రక్షాళనలో పేదలకు అన్యాయం జరిగిందని సిరిసిల్ల వీరుడు కేటీఆర్ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు? హరీష్ రావు రంగనాయక సాగర్ భూములు కోల్పోయిన రైతులు. అంతగిరి, కోచగుట్టపల్లి, ఎల్లాయపల్లి,గ్రామ ప్రజలను వెలగొట్టింది మర్చిపోయావా హరీష్ రావు.మల్లన్న సాగర్ నిర్వాసితులను సిఆర్పిఎఫ్ జవాన్లను నిర్బంధించారు టిఆర్ఎస్ పరిపాలనలో ఖమ్మంలో రైతుల చేతికి బేడీలు వేసుకొని తీసుకెళ్లలేదా కేటీఆర్
కేటీఆర్ ఫామోజు కట్టుకొని హాయిగా ఉండొచ్చు?మూసీ నదికి ఇరువైపులా 25 లక్షల మంది నిర్వాసితులు ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు? సోషల్ సెన్స్ లేకుండా? సోషల్ మీడియా వాడకం?తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే డేరింగ్ అండ్ డ్యాషింగ్ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ. హైడ్రా పైన కొత్త చరిత్ర.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కొత్త చరిత్రకు శ్రీకారం చుడుతుంది. నూతన అధ్యాయం ఇప్పుడే ప్రారంభం జరుగుతుంది.చంద్రశేఖర్ యాదవ్ చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన నెమరగోముల బాలమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రోజున మృతి చెందడం జరిగింది.వారి కుటుంబాన్ని గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు ఆమిదాల మల్లేష్ పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెమరగోముల వెంకటేష్ గణేష్ పాండు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి విద్యాలయ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



(జనసముద్రం న్యూస్) అక్టోబర్ 1

జనసముద్రం న్యూస్ 01/10/2024బతుకమ్మ ఉత్సవాలు పాల్గొన్న సేవా లాల్ సేన వికారాబాద్ జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ నాయక్,పరిగి లోని ప్రగతి విద్యాలయ స్కూల్ వాళ్ళు నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన సేవా లాల్ సేన పాల్గొని విద్యార్థులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## అన్ని రంగాల్లో యువత రాణించాలి: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) అక్టోబర్ 1

ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ కంప్యూటర్ సేల్స్ సర్వీసింగ్ ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో యువత అన్ని రంగాల్లో రాణించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలో ఎంకే కంప్యూటర్ సేల్స్ అండ్ సర్వీసెస్ నూతన దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రవేటు రంగ సంస్థలలో ఉద్యోగాల్లో సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలన్నారు. స్వయం ఉపాధిని పొందెందుకు యువత అన్ని రంగాల్లో ముందుకు రావాలని పేర్కొన్నారు. పని ఏదైనా లక్ష్యం గొప్పదై ఉండాలని తెలిపారు. పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించగలమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధిని కల్పించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సన్మానం





జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి హుజురాబాద్:

155వ గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను పురస్కరించుకొని హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం పోస్ట్ మాస్టర్ మరియు సిబ్బంది మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులనుతపాలకార్యాలయానికిఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాంధీజీ పటానికి పూల మాలతో నివాళులు అర్పించి గాంధీజీ కలలు కన్న పరిశుభ్ర భారతావనిని నిర్మించడంలో పారిశుధ్య కార్మికులు ముందు ఉన్నారని, అదే లక్ష్యంతో దేశ పౌరులందరు భాగస్వాములు కావాలని పోస్ట్ మాస్టర్ యు. మహేందర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన పారిశుధ్య కార్మికురాలు రాచపెల్లి కాంతమ్మ, రాచపాల్లి లూల, మాటూరి పద్మ మరియు పోస్టల్ సిబ్బంది రాజు, సందీప్, తిరుపతి నాయక్, హరీష్, స్వామి, సతీష్, రాజేష్, శివాజీ, రాము అపూర్వ, శివం, గోరవ్, అనిల్, నూక సదానందం పాల్గొన్నారు.

## పినపాక నూతన తహసిల్దార్ గా అద్దంకి నరేష్ బాధ్యతలు స్వీకరణ



జనసముద్రం న్యూస్,పినపాక, అక్టోబర్ 1.

పినపాక నూతన తాసిల్దార్ గా అద్దంకి నరేష్ మంగళవారం నూతన బాధ్యతలు చేపట్టారు. నరేష్ భద్రాచలం ఐటిడిఏ ఏపీవోగా విధులు నిర్వహిస్తూ పినపాక తహసిల్దారు గా డిటి సమ్మయ్య నుండి పదవి బాద్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తోట సూర్యనారాయణ సస్పెండ్ కు గురైనారు. మండలంలో స్థానిక స్థితిగతులపై కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అద్దంకి నరేష్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలు తమ సమస్యలను నేరుగా తమకే తెలియజేయాలని ,దళారుల వ్యవస్థను ప్రోత్సహించబోమని ,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేయడంలో తమ వంతు బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తామని మండల ప్రజలకు సూచించారు.

## రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రెండు లక్షల రైతు రుణని మాఫీ చేయాలి టీ ఎస్ సి వి అధ్యక్షుడు నర్రి స్వామి కురుమ




చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గం కంటెస్టెండ్ ఎమ్మెల్యే అభ్యర్థి బోనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెండ్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాల వల్ల అనేకమందికి కొత్త రేషన్ కార్డులు 10 సంవత్సరాల నుంచి రాలేదు కాబట్టి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రెండు లక్షల రుణమాఫీని వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు అదేవిధంగా హైడ్రా పేరుతో అక్రమ నిర్మాణాలు తొలగించడం సమంజసమే అయినప్పటికీ పేదవారికి పునరావాసం కల్పించిన తర్వాత వారి నివాసాలను కూల్చితే బాగుంటుందని ప్రభుత్వానికి సూచించారు. ఆరు గ్యారంటీలను వీలైనంత త్వరగా అమలు చేయాలన్నారు న్యాయవాదులకు రక్షణ చట్టాలని ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు అనిమల్ల శ్రీరామ్,రామ్ ప్రతిజ్ఞ చారి, ముషాం చంద్రశేఖర్, వీరస్వామి,రసమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి : గోడిశాల రామనాథం.



జనసముద్రం న్యూస్ ,పినపాక ,అక్టోబర్ 1.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ నందు గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి టిఆర్ఎస్ సోషల్ మీడియా తన కుటీల బుద్ధిని చాటుతుందని ,దీనిలో భాగంగానే కొందరు బిఆర్ఎస్ సోషల్ మీడియా గుండాలు, మంత్రి కొండా సురేఖ ఫోటోను,బిజెపి ఎంపీ రఘునందన్ రావు ఫోటోను మార్ఫింగ్ చేస్తూ అసభ్యకర రీతిలో చిత్రీకరిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ఇలా అవమానపరిచేలా చూసే వారి అందరికి త్వరలో తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఒక బీసీ మహిళ మంత్రి అనే గౌరవం లేకుండా, ఆమె ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తూ ఉన్నారని, ఖబడ్దార్ బిఆర్ఎస్ సోషల్ మీడియా గుండాలారా అంటూ రామనాథం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంత జరుగుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ మౌనం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు, ఇకనైనా ఇలాంటి తప్పుడు కూతలు మానుకోకపోతే, పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి బసీరుద్దీన్, కొంపెల్లి నగేష్, పంద్రమేష్ నాగేశ్వరరావు, బలరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన చేసి పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలి ఇవ్వకుంటే యుద్ధమే రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం :-పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.01, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:


జనసముద్రం న్యూస్ భువనగిరి:-కులగనన చేసి సానిక సంస్థలు పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య నాయకులుగా సామాజికవేత బట్టు రామచంద్రయ్య బీసీ సంఘం జిల్లా నాయకులు గుండెబోయిన సురేష్,పాల్గొన్నారు.బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీ ప్రకారం కులగణన చేసి స్థానిక సంస్థల్లో పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామన్నారు అలాగే కామారెడ్డి డిక్లరేషన్ హామీను అమలు చేయాలి లేకుంటే యుద్ధమే ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్నారు.60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా12% దాటలే ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవీక న్యాయం ఎమ్మెల్యేలు మీరే ఎంపిలు మీరే మంత్రులు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు,ఎంపిటిసి,జెడ్పీటీసీలు అయితే గిట్ల ఓర్వలేరా బీసీ రిజర్వేషన్ పెంచుటకు న్యాయపరమైన చిక్కులు ఎలాంటివి లేవన్నారు పక్క రాష్ట్రం బీహార్లో 69 శాతం తమిళనాడులో 70% అమలవుతుంటే ఇక్కడ ఎందుకు సాధ్యం కాదన్నారు.హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు,తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ లీడర్లను బట్టలు ఇప్పించి ఉడికించి కొట్టింది మరువకురి మల్లాది రిపీట్ కావొద్దు అంటే బీసీలకు 42% రిజర్వేషన్స్ ఇవ్వాలి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణననిర్వహించాలనిడిమాండ్చేశారు.అసెంబ్లీ లోతీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలుచూడటంఅత్యంత దుర్మార్గం అన్నారు.

మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి,స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని,అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులులేకుండా పోతుందని అన్నారు.

ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి,చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు.ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు.ఈ సమావేశంలో బీసీ సంఘం జిల్లా నాయకులు గుండెబోయిన సురేష్,సామాజికవేత బట్టు రామచంద్రయ్య,బీసీ విద్యార్థి సంఘం నాయకులు వట్టెంమధు,చిన్నంసాగర్,ఎలేష్,యశ్వంత్గౌడ్,దిరావత్ అఖిల్ నాయక్,మల్లికార్జున్,నాగరాజుపవన్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు.

### – అతిథులుగా ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్, చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్.




జనసముద్రం న్యూస్,పినపాక, అక్టోబర్ 1.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు లో గల ఎక్సెలెంట్ భాష హైస్కూల్లో బతుకమ్మ వేడుకలను విద్యార్థులు,ఉపాధ్యాయుల నడుమ ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ బతుకమ్మ పాటలకు సాంప్రదాయ వస్త్రాలు ధరించిన విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చి ఆడి పాడారు.విద్యార్థులు ఆటపాటలతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థినుల కోలాటాలు, నృత్యం ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏడూళ్ల బయ్యారం ఎస్సై ఈ రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆటలు ,సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రదర్శన కనబర్చాలని, విద్యార్థులకు పండగల విశిష్టత గురించి తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఎక్సెలెంట్ గ్రూప్స్ చైర్మన్ ఎండీ ఖాదర్, ఎండీ యాకుబ్ షరీఫ్, డైరెక్టర్స్ ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత మనందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేపించిన మున్సిపల్ చైర్మన్






చౌటుప్పల్ జనసముద్రంన్యూస్ అక్టోబర్ 1

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు విద్యార్థులతో కలిసి శ్రమదానములో పాల్గొని మానవహారం నిర్వహించి

విద్యార్థినీ విద్యార్థులతో పరిశుభ్రత మనందరి బాధ్యత అని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మునుగోడు శాసనసభ్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి కృషితో త్వరలో చౌటుప్పల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూరా ప్రహరీ గోడ నిర్మించి నూతన భవనాన్ని ఏర్పాటు చేసి అన్ని అంగులతో తీర్చిదిద్దడం జరిగినది. అదేవిధంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ని కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, లెక్చరర్స్ పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డుపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపించాలి అశ్వారావుపేట లో హిందూ సమాజం నిరసన ర్యాలీ




అశ్వారావుపేట జనసముద్రం న్యూస్ :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రసాదం లడ్డు తయారీపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయని, దీంతో హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని, వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని లడ్డు వివాదంపై విచారణ జరిపించాలని, దోషులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అశ్వారావుపేట పట్టణంలో హిందూ సమాజం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా కోశాధికారి సీమకుర్తి సుబ్బారావు, ముత్తా సుధాకర్, సీమకుర్తి వెంకటేశ్వరరావు, సీమకుర్తి వెంకటేశ్వరరావు, విశ్వహిందూ పరిషత్తు పార్వతి, పురోహితులు అచ్యుత్ శర్మ, బాచుమంచి వాసుదేవ శర్మ, దూపకుంట శ్రీనివాసరావు, జల్లిపల్లి దేవరాజు, సీమకుర్తి సత్యనారాయణ, వేముల శ్రీను, బోగవల్లి ప్రసాద్, కట్రం స్వామి దొర, అంకోలు వెంకటేశ్వర్లు, నాల్ల సత్యనారాయణ, నార్లపాటి శ్రీను, కుంజ బుచ్చిరాజు, కోరుకొండ రామ్మోహన్రావు, వేముల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## తపస్ ఆధ్వర్యంలో నూతన మండల విద్యాశాఖ అధికారికి ఘన సన్మానం




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1
మహబూబబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ( టి పి యు ఎస్ ) చిన్నగూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన చిన్నగూడూరు మండల విద్యాశాఖ అధికారి నక్క రవికుమార్ ని పి పి యు ఎస్ చిన్న గూడూరు మండల శాఖ అధ్యక్షులు శ్రీ కొలిశెట్టి నాగేశ్వరరావు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొలిపాక శ్రీనివాస్ చెవుల నాగార్జున , ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా శాఖ అధ్యక్షులు జంజీరాల నాగరాజు ప్రధాన కార్యదర్శి గుడి బోయిన గోపికృష్ణ జడ్పీహెచ్ఎస్ జయ్యారం ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి ఉష్రశ్రీ , మండల సీనియర్ ఉపాధ్యాయుల తేజున్నత రెడ్డి సోదర ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏకశిలలో కాన్సెప్ట్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు.
## తెలంగాణ ఆడపడుచుల విశిష్ట పండుగైన బతుకమ్మ ఉత్సవాలు.





జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్1:
రెడ్డి కాలనీ లోని ఏకశిల కాన్సెప్ట్ స్కూల్ లో తెలంగాణ ఆడపడుచుల విశిష్ట పండుగైన బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించినారు విద్యార్థినీలు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి సుందరంగా అలంకరించి పాఠశాల ఆవరణంలో బతుకమ్మ ఆటను చప్పట్లతో సంప్రదాయ ఉయ్యాల పాటలు ఆలపిస్తూ విద్యార్థులు బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య ప్రారంబించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను దాని నేపద్యాన్ని వివిధ రకాల పూలను వాటి వినియోగం వెనుక ఉన్న విశిష్టతను ఆరోగ్య విషయాలను వివరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈకార్యక్రమంలోవైస్ప్రిన్సిపాల్స్వప్నరెడ్డి,ఉపాధ్యాయులు శోభ,జయ,హరిత,పావని,విజయలక్ష్మి,సుకన్య,కావ్యశ్రీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## ఎస్జీఎఫ్ మండల స్థాయి అథ్లెటిక్స్ సమావేశం




జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్1:
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల స్థాయి ఎస్జిఎఫ్ అథ్లెటిక్స్ సమావేశం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించారు.ఈ సమావేశాలకు మండల విద్యాధికారి బండారి మనీలా సభాధ్యక్షతా వహించగా ముఖ్య అతిథిగా ఆకుల రజిత వెంకన్న చైర్మన్ మున్సిపాలిటీ హుస్నాబాద్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి వార్డ్ కౌన్సిలర్ నళిని సీనియర్ ,క్రీడాకారులు కేడం లింగమూర్తి కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి,రాజారెడ్డి వెంకటస్వామి శ్రీలత ఎస్జీఎఫ్ సెక్రెటరీ ఆర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా క్రీడా పోటీలను ప్రారంభించారు ఇందులో జడ్పీ ఉన్నత పాఠశాల బాలుర,జడ్ పీ హెచ్ స్ బాలికల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతారం,ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, ఆశ్రమ మీర్జాపూర్,టీజీఆర్జెసి బేజ్జంకి, టీజీ మోడల్ స్కూల్, అల్ఫోర్స్,నవ భారత్,ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్పాఠశాలలుపాల్గొన్నాయనితెలిపారు.బాలిక లు 80 మంది, బాలురు 90 పాల్గొన్నారని తెలిపారు.

## బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్1:
హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో అక్టోబర్ 7వ తేదీ సోమవారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో అరుణోదయ విమలక్క మరియు బిసి,రవాణా శాఖ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహణ కమిటీ కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి సంబంధించి ఈరోజు హుస్నాబాద్ మండలం లోని పందిళ్ల గ్రామం లో కార్యక్రమ వాల్ పోస్టర్స్ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్త్రీలపై జరుగుతున్న దాడులకుఅఘాయిత్యాలకునిరసనగా స్త్రీల ఆత్మగౌరవానికి రక్షణగా బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విమలక్క గారు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో భాగంగా మన హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో స్త్రీలకు మద్దతుగా ప్రకృతి విధ్వంశాన్ని ఆపేలా మహిళల్లో చైతన్యం నింపి పోరాట ధైర్యాన్ని కల్పించడంతోపాటు సమాజంలో యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా కార్యక్రమం నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు మార్క అనిల్ గౌడ్, దండి లక్ష్మి,శ్రీదేవి కోదూరి, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్,నాంపల్లి సమ్మయ్య,మెతుకు కొమురయ్య, బత్తుల రవి,అనగోని రమేష్,మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, వెంకటరెడ్డి,బొమ్మగాని అంజన్న,కుమారస్వామి,రాజు, అర్చన,బుర్ర రాజయ్యతదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.01,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికిచెందిన నెమరగోముల బాలమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రోజున మృతి చెందడం జరిగింది.వారి కుటుంబాన్ని గ్రామ సీనియర్ నాయకులు ఆమిదాల శ్రీధర్ గౌడ్ పరామర్శించి ఆర్థికసాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు తంతరపల్లి భాస్కర్ గౌడ్,నెమరగోముల బిక్షపతి,కొలిచెలిమబాలరాజు,నెమరగోముల గణేష్, పొగాకు పరమేష్,చాకలి పాండు,ఆమిదాల సౌషీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ అవార్డుకు అడుగు దూరంలో " భూపాలపట్నం " గ్రామపంచాయతీ.

**-గ్రామపంచాయతీ పరిశీలనకు వచ్చిన పంచాయతీ అడిషనల్ కమిషనర్ కృష్ణన్.**
**-గిరిజన పద్ధతిలో స్వాగతం పలికిన ఎంపీడీవో, ఎంపీవో, మాజీ సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్ .**
**-గ్రామంలో ఇంటింటికి తిరిగిన పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్.**
**-జాతీయస్థాయిలో ఎంపిక కావడంపై తనదైన ముద్ర వేసిన ఎంపీఓ.**





జనసముద్రం న్యూస్, మణుగూరు, అక్టోబర్ 1.
భూపాలపట్నం గ్రామపంచాయతీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పచ్చదనం - పరిశు భ్రతపై నామినేట్ చేయబడిన ఏకైక పంచాయతీ. గత ఐదు సంవత్సరాల నుండి పంచాయతీని అభివృద్ధి చేయడంలో పంచాయతీ సర్పంచ్ కొర్స కృష్ణంరాజు, ఉపసర్పంచ్ నిటా వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు ఎంతగానో కృషి చేశారు. గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తూ లెట్రిన్ దగ్గర నుండి రహదారుల నిర్మాణంలో తమదైన ముద్ర వేశారు. ప్రజా ప్రతినిధులు తమ ఐదు సంవత్సరాల పదవి కాలం ముగియడంతో భూపాలపట్నం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా పినపాక ఎంపిఓ వెంకటేశ్వరావు బాధ్యతలుచేపట్టారు.దానికి తోడు గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రకుమార్ గ్రామపంచాయతీకి తుది మెరుగులుదిద్దడంతోభూపాలపట్నంగ్రామపంచాయ తీ నేషనల్ అవార్డుకు నామినేట్ చేయబడింది. దీంతో గ్రామపంచాయతీలో ప్రతి పని ఎంపీఓ పర్యవేక్షణలో చేస్తూ జిల్లాలోని నేషనల్ అవార్డుకు ఎన్నిక అయ్యేందుకు సిద్ధమైంది. మంగళవారం రాష్ట్ర పంచాయతీ అడిషనల్ కమిషనర్ కృష్ణన్ గ్రామపంచాయతీనిపరిశీలించేందుకు చేరుకున్నారు. పినపాకఎంపీడీవోరామకృష్ణ,ఎంపీఓవెంకటేశ్వరరా వు, మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, మాజీ ఉపసర్పంచ్ నిట్టా వెంకటేశ్వర్లు ఆయనకు గిరిజన సంప్రదాయ ప్రకారంలో ఘన స్వాగతం పలికారు. డోలు, డప్పుల సంప్రదాయాలతో నూతన పంచాయతీ కార్యాలయానికి స్వాగతం పలికారు. తమ గ్రామ పంచాయతీని జాతీయస్థాయిలో తీసుకు వెళ్లేందుకు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఒకప్పుడు భూపాలపట్నం గ్రామపంచాయతీ పేరే తెలియని పరిస్థితి నుండి నేషనల్ అవార్డుకు ఎంపిక కాబడి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందింది.ఈ స్థాయికి చేరుకోవడంలో పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తనదైన ముద్ర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సర్పంచ్ కృష్ణంరాజు, ఉప సర్పంచ్ నిట్ట వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి అని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి, కొన్ని లక్ష్యాలను ఏర్పరచుకొని గ్రామపంచాయతీని అభివృద్ధిబాటలో నడిపించారని తెలిపారు.గ్రామస్తుల సహకారాలు మరవలేనివని సర్పంచ్ కృష్ణంరాజు, ఉపసర్పంచ్ నిట్ట వెంకటేశ్వర్లు తెలిపారు. జాతీయస్థాయిలో పంచాయతీకి గుర్తింపు రావడంతో హర్షంవ్యక్తం చేశారు.
తమ గ్రామానికి జాతీయస్థాయిలో అవార్డు రావాలని గ్రామస్తులుకోరారు.ఈకార్యక్రమంలోగ్రామపంచా యతీ కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలి: డిమాండ్:చేస్తున్న సాహు శనిగరపు

**- మంత్రి కొండా సురేఖ గురించి అసభ్యంగా పోస్టులు.**
**- బాధ్యతగల ప్రతిపక్షాలు మహిళల పట్ల మరింత అప్రమత్తంగా .**
**- సోషల్ మీడియాలో రాజకీయ నాయకులపై విమర్శించదలుచుకుంటే ఓ హద్దు ఉండాలి.**



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్1:
మహిళా మంత్రి కొండా సురేఖ గురించి అసభ్యంగా పోస్టులు పెట్టారు.అధికారం శాశ్వతం కాదని బీఆర్ఎస్నేతలు గుర్తించాలి.బాధ్యతగల ప్రతిపక్షాలు మహిళలపట్లమరింతఅప్రమత్తంగా వ్యవహరించాలి. సోషల్ మీడియాలో రాజకీయ నాయకులపై విమర్శించదలుచుకుంటే ఓ హద్దు ఉండాలి.మహిళా మంత్రులను అవమాన పరిచేవిధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడాన్ని ఖండిస్తున్నాం.ఇది మంచి పద్దతి కాదు.రాజకీయంగా మహిళలకు 50 శాతం కోటా ఇచ్చే విధంగా సోనియా గాంధీ గారు కృషి చేసారు.చట్టసభల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు కావాలని పోరాటం చేసిన పార్టీ మాది.ఇది మంచిది కాదు.మరింత బాధ్యతగా ప్రతిపక్ష నేతలు వ్యవహరించాలి.
గతంలో పొన్నం ప్రభాకర్ అన్న,సీతక్క మీద కూడా అవమానకరంగా మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు మంత్రి పదవులీయని వారి గురించి,చేయలేని వ్యాపారం చేసి జైలుకు వెళ్లిన మహిళలగురించి మేం మాట్లాడటం లేదు.బీఆర్ఎస్ బీకారు నాయకులారా పద్దతి మార్చుకోండి మీ ఇంట్లో మహిళలు ఏ వ్యాపారాలు చేసారో దేశానికి తెలుసుఅయినా ఆడకూతురు అన్న కారణంతో మేము ఏనాడు చెడుగా స్పందించ లేదు దొర ఆహకారంతోనే బీఆర్ఎస్ మహిళా నేతలను టార్గెట్ చేస్తుంది రాజకీయాల్లో,ప్రజా జీవితంలో క్రియా శీలకంగా పనిచేసే వాళ్లపై బురద చల్లుతున్నారు ఎన్నో కష్ట నష్టాలు అధిగమించి రాజకీయాల్లో ఎదిగొచ్చిన మహిళా నేతలపై తప్పుడు ప్రచారాలా? ఇది మీ ఫ్యూడల్ మెంటాలిటికి,పితృస్వామ్య బావజాలానికి నిదర్శనం ఆడ కూతుర్లను అత్యంత అవమానకరంగా ట్రోల్ చేసి వారిని వేయ్యేండ్లు వెనక్కు నెడుతున్నారు మళ్లి దొరల రాజ్యం తెవాలన్న తలంపుతోనే సోషల్ మీడియా ద్వారా మహిళా నేతలపై దుష్ప్రచారం చేస్తున్నారు
బీఆర్ఎస్ నేతలు దుర్మార్గపు ఆలోచనలు మానుకుని బుద్ధి తెచ్చుకోండి
మొన్న మేయర్ విజయ లక్ష్మీ గారిపై, నిన్న సీతక్క,నేడు కొండా సురేఖ గారి పై తప్పుడు ప్రచారం చేస్తూ మహిళా నాయకత్వాన్ని వెనక్కు నెడుతోంది బీఆర్ఎస్
అతివలు రాజకీయాల్లోకి రావద్దా?
బీఆర్ఎస్ తక్షణం క్షమాపణలు చెప్పి తమ సోషల్ మీడియాను కట్టడి చేయాలి
ఇంత దుర్మార్గమా బిఆర్ఎస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలి అన్ని డిమాండ్ చేస్తున్న.సాహు శనిగరపుయూత్కాంగ్రెస్హుస్నాబాద్నియోజకవర్గం

## యువకుడి హత్య కేసులో కుటుంబ సభ్యులే నిందితులు
## -48 గంటల్లోనే నిందితుల వివరాలను వెల్లడించిన డి.ఎస్.పి గిరిబాబు






జనసముద్రం అక్టోబర్ 01: డిండి :-
నల్లగొండ జిల్లా డిండి మండలం చెరుకుపల్లి గ్రామ శివారులోని చెట్ల పొదల్లో శనివారం జరిగినటువంటి యువకుడి హత్య కలకలం రేపిన విషయం తెలిసిందే.మంగళవారం విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి గిరిబాబు తెలిపిన వివరాల ప్రకారం కేతేపల్లి మండలం,కొప్పోలు గ్రామానికి చెందిన శ్రీపతి జగదీష్ (35) ను ఎలాంటి ఆధారాలు లేకుండా హత్య గావించబడ్డ వ్యక్తి యొక్క కేసును సీఐ సురేష్,ఎస్సై రాజు, సిబ్బంది, చందంపేట,నేరేడుగొమ్ము ఎస్సై,లు,డాగ్ స్క్వాడ్ సహాయంతో 48 గంటలలో కేసు యొక్క నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మృతుని భార్య రమాదేవి, సడ్డకుడు కొంకి పెద్దయ్య, పెద్దయ్య భార్య నిర్మల,పెద్దయ్య కుమారులు మధు,అరవింద్ లు గల ఐదుగురు నిందితులు కలిసి జగదీష్ ను బండరాయితో కొట్టి చంపడం జరిగిందని తెలిపారు. జగదీష్ సడ్డకుని కూతురు మైనరును హైదరాబాదులో గత ఆరు నెలల క్రితం మాయ మాటలు చెప్పి లోబర్చుకోవడం జరిగింది.ఈ విషయంలో జగదీష్ కిడ్నాప్ కేసు, జైలు జీవితాన్ని అనుభవించి బయటకు వచ్చి మైనర్ బాలికను మళ్లీ వేధింపులకు గురిచేయడం మొదలుపెట్టాడు.ఇతని ప్రవర్తనతో విసిగిపోయిన కుటుంబ సభ్యులు పలుమార్లు హెచ్చరించిన అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. కోపం పెంచుకున్న నిందితులుఎలాగైనాజగదీష్ను అంతమొందించాలని ప్లాన్ ప్రకారం శనివారం ఉదయం అల్వాల్ లో నివసిస్తున్న జగదీష్ ఇంటికి కారులో చేరుకున్న నిందితులు ఇంటి యజమాని సహాయంతో జగదీష్ను నిద్రలేపడం జరిగింది.అతన్ని కారులో బలవంతంగా ఎక్కించుకొని వెంట తెచ్చుకున్న తాళ్ల సాయంతో కాళ్లు చేతులు కట్టి,నోటికి అడ్డంగా చున్ని ని చుట్టి చెరుకుపల్లి శివారులో చెట్ల పొదల్లో జగదీష్ తలపైబండరాయివేయడంతోచనిపోవడంజరిగిందని నిర్ధారించుకొని,మృతుని ఫోన్లను దాచిపెట్టడం జరిగింది.హత్య కేసులో 5 గురు నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ సురేష్,ఎస్సైరాజు,సిబ్బందిహుస్సేన్,తిరుపతయ్య,సై దమ్మ,గణేష్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగిందని,వీరికి త్వరలో రివార్డ్స్ ను కూడా అందజేయడంజరుగుతుందని డి.ఎస్.పి తెలిపారు.

## వీణాదరిలో ముందస్తు బతుకమ్మ పండుగ





చొప్పదండి(జనసముద్రం న్యూస్):
మండల కేంద్రంలోని వీణాదరి ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా, అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు.
ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను మామిడి తోరణాలతో అందంగా ముస్తాబు చేశారు. పాఠశాల విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులతో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థినిలు అందరూ కలిసి వివిధ రకాలైన పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చారు. గౌరీ దేవిని పూజించారు. తదనంతరం బతుకమ్మలను పాఠశాల ఆవరణలో ఒకచోట పెట్టి కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ గౌరీదేవికి టెంకాయ సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. మహిళలందరూ సంబరంగా తొమ్మిది రోజులపాటు ఆడుతూ పాడుతూ సంబరం చేసుకుంటారు అని అన్నారు.
ప్రతి సంవత్సరం పాఠశాలలో పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు, ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, సరిత, దివ్య, కవిత, దీపిక, సాహితీ, అనూష, తేజ, సువర్ణ, లక్ష్మీ మాల, సౌమ్య మరియు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతిలో మొదటి స్థానం బతుకమ్మదే



చొప్పదండి (జనసముద్రం న్యూస్) అక్టోబర్ 1

చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో విద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తులతో వచ్చి బతుకమ్మని వివిధ పూలతో అలంకరించి గౌరమ్మ పూజలు నిర్వహించి బతుకమ్మ ఆటపాటలతో వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వెళ్లిరా గౌరమ్మ అంటూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లింగారావు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ తెలంగాణ ప్రజలజీవన విధానానికి నిదర్శనం అని పూలు ప్రకృతికి ప్రతీక అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుర్రం ఆనందరెడ్డి ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు


## రిపోర్టర్ నర్సింహా చారిని పరామర్శించిన టీజెయూ జిల్లా అధ్యక్షుడు యం.డి.షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.01)

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కందోజు నర్సింహా చారి ఇటీవల అనారోగ్యంతో కంటి ఆపరేషన్ చేయించుకున్న సందర్బంగా విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మంగళవారం రోజున ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ నర్సింహా చారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.జర్నలిస్ట్ హెల్త్ కార్డు లు కార్పొరేట్ హాస్పిటల్ లొ చెల్లుబాటు అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలి కోరారు.ఆయన వెంట తెలంగాణ జర్నలిస్టయూనియన్యాదగిరిగుట్టమండలఅధ్యక్షులుచిమ్మనిరాజు,సీనియర్ జర్నలిస్ట్ లు పుట్ట హనుమంత్,పసుపునుటి ప్రభాకర్,డంగు నరేందర్ తదితరులు పాల్గొన్నారు




## ఎక్సలెంట్ హై స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి పట్టణంలోని ఎక్సలెంట్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈవేడుకలో విధ్యార్థులు రకరకాల పువ్వులతో బతుకమ్మను తయారు చేసి ఆట పాటలతో సందడి చేశారు.

ఈ సంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కే.దేవానంద్ మాట్లాడుతూ మన సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు. బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను, సంస్కృతి సంప్రదాయల గురించి విధ్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మానవసేవే మాధవ సేవ



- ప్రతి మనిషి వృద్ధాప్యంలోకి వెళ్లాల్సిందే
- ప్రపంచ వృద్ధుల దినోత్సవ సందర్భంగా
- స్వర్ణకారూల అధ్యక్షులు గంగాధర్ శ్రీరాముల

ఖానాపూర్ నియోజకవర్గం
(జనసముద్రం న్యూస్) అక్టోబర్ 1

జన్నారం మండలంలోని మంగళవారం రోజున అక్టోబర్ 1 ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా శ్రీరాములు గంగాధర్ స్వర్ణాకర అధ్యక్షులు కొందరి వృద్ధులకు పండ్లు ఆహారం అందించారు

ఈసందర్భంగావారుమాట్లాడుతూప్రతి మనిషి వృద్ధాప్యానికి వెళ్లాల్సిందే అని వారి పిల్లలు వారిని వృద్ధాప్యంలో తమ పిల్లలుగా భావించి చూడాలని వారు కోరారు

## అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వైభవంగా బతుకమ్మ వేడుకలు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

మండలంలోని అర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లోబతుకమ్మపండుగనుపురస్కరించుకొని మంగళవారం రోజున పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను విద్యార్థినిలువైభవంగా నిర్వహించుకున్నారు. రంగురంగుల పూలతో పలువురిని ఆకట్టుకునేలా బతుకమ్మ ఆటపాటలు ఆలరించారు.

కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనుక రాజు,ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు

## అల్ఫోర్స్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి


హుజూరాబాద్: హుజురాబాద్ లోని ఆల్ఫోర్స్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు..

విద్యార్థినీలు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి సుందరంగాఅలంకరించి పాఠశాల ఆవరణంలో బతుకమ్మ ఆటనుచప్పట్లతో సంప్రదాయ ఉయ్యాల పాటలు ఆలపిస్తూ విద్యార్థులు బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహల మధ్య ప్రారంబించారు.

అనంతరంఈ సంబరాలకు ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీమతి వనజా నరేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సమావేశంలో విద్యార్థులనుఉద్దేశించి వనజా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను దాని నేపథ్యాన్ని వివిధ రకాల పూలను వాటి వినియోగం వెనుక ఉన్న విశిష్టతను ఆరోగ్య విషయాలను వివరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.




## గడ్డ బస్వాపురం ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



జనసముద్రం చిన్నంబావి /అక్టోబర్ 1

వనపర్తిజిల్లాచిన్నంబావిమండలంలోనిగడ్డబస్వాపురం ప్రాథమిక పాఠశాలలో ముందస్తుబతుకమ్మ సంబరాలుఅంబరాన్నంటాయి.

మంగళవారం సాయంత్రం గడ్డబస్వాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి సాంప్రదాయ దుస్తులు ధరించి తంగేడు చామంతి,బంతి, గునుగు పూలతో సహా రకరకాల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

పాఠశాల ప్రధానోపాద్యాయుడు కర్ణాకర్, అంగన్వాడీ టీచర్వేనమ్మఆధ్వర్యంలోసంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రముఖ న్యాయవాది దేవదానం ప్రమాణ స్వీకారం.



జనసముద్రం అక్టోబర్ 1 బ్యూరో చీఫ్ :

భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది శ్రీ.కోట దేవదానం ఈరోజు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు.

ఈకార్యక్రమంలోన్యాయవాదులుఅధికసంఖ్యలోపాల్గొన్నారు

. భద్రాచలం బార్అసోసియేషన్ అధ్యక్షులుగా అక్టోబర్1 వ తేదీన ప్రమాణస్వీకారం చేసిన శ్రీ కోట దేవదానం గారికి ప్రముఖహైకోర్టు న్యాయవాది పి.వి కృష్ణమాచారి, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram